

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 98 | బుధవారం 08 - 04 -2026 | పేజీలు : 12 | వెల-3

## పసురపాడు సచివాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ




8లో

## రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి



రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని, అందుకోసం ఇప్పటివరకు ఇచ్చిన ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం 20 లక్షల ఉద్యోగాల కల్పనపై ఏర్పాటు చేసిన మంత్రుల ఉపసంఘం సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రాష్ట్రానికి ఇప్పటివరకు వచ్చిన పరిశ్రమలు, వాటి ద్వారా కల్పించిన ఉద్యోగాలు, ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతిపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఇప్పటివరకు రాష్ట్ర యువతకు వివిధ రంగాల్లో 6.25 లక్షల ఉద్యోగాలు కల్పించినట్లు అధికారులు తెలిపారు. 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకోవడానికి అనుసరిస్తున్న వ్యూహాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని మేము వాగ్దానం చేశాం. ఆ లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలి. నైపుణ్యం పోర్టల్ తరహాలోనే, ఆధార్ లేదా కేవైసీ అనుసంధానంతో ప్రతి ఉద్యోగాన్ని ట్రాక్ చేసేందుకు ఒక బలమైన వ్యవస్థను రూపొందించాలి" అని స్పష్టం చేశారు. ప్రభుత్వ దృష్టిలో చిన్న పరిశ్రమలు, పెద్ద పెట్టుబడులు రెండూ సమానమేనని, ఉద్యోగాల కల్పనే తమకు అత్యంత ముఖ్యమని ఆయన తేల్చిచెప్పారు. పెట్టుబడుల గ్రౌండింగ్‌పై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. దీనిపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతుల ప్రక్రియను సింగపూర్, దుబాయ్ కంటే సులభతరం చేయాలని మంత్రి లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# మరింత పటిష్టంగా కాలేజీ విద్య



**రీ ఒరియెంటేషన్ చేయాలి**
**డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి సారించాలి**
**యూనివర్సిటీల ర్యాంకింగులు పెరగాల్సిందే**
**ప్రజలకు చేరువగా ప్రభుత్వ పథకాలు**
**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం**

కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్సిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై

## ఏపీ ప్రజలకు శుభవార్త...

### తిరిగి ప్రారంభమైన 'ఎన్టీఆర్ వైద్య సేవ'





ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఊరట కలిగించే వార్త. రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన 'ఎన్టీఆర్ వైద్య సేవ' పథకం తిరిగి ప్రారంభమైంది. బకాయిల చెల్లింపుపై ప్రభుత్వంతో జరిపిన చర్చలు ఫలించడంతో ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ (ఆషా) తమ సమ్మెను విరమించుకుంది. దీంతో నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో యథావిధిగా వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించడంతోనే సమ్మె విరమించినట్లు 'ఆషా' ప్రతినిధులు తెలిపారు. మొత్తం బకాయిల్లో భాగంగా రూ.1,000 కోట్లను 10 రోజుల్లో చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. మిగిలిన రూ.1,000 కోట్ల బకాయిలను రెండో త్రైమాసికంలో చెల్లిస్తామని హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. ఈ హామీతో నెట్‌వర్క్ ఆసుపత్రులు తమ సేవలను పునరుద్ధరించాయి. గత కొంతకాలంగా ప్రభుత్వం నుంచి బకాయిలు రాకపోవడంతో 'ఆషా' సమ్మెకు దిగిన విషయం తెలిసిందే. దీనివల్ల 'ఎన్టీఆర్ ఆరోగ్య సేవ' పథకం కింద చికిత్స పొందే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా ప్రభుత్వం, 'ఆషా' మధ్య ఒప్పందం కుదరడంతో రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం మళ్లీ అందుబాటులోకి వచ్చింది. ఇచ్చిన హామీలను ప్రభుత్వం సకాలంలో నెరవేరుస్తుందని ఆశిస్తున్నట్లు 'ఆషా' వర్గాలు పేర్కొన్నాయి.

# నేటి నుంచి ఆర్టిజన్ల సమ్మె!



### తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ప్రకటన - సమ్మె చేస్తే చర్యలు - విద్యుత్ సంస్థల తీవ్ర హెచ్చరిక

తమ సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ (టీవీఏఈజేఏసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న 19వేల మంది ఆర్టిజన్లు బుధవారం నుంచి నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్టు మంగళవారం ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా 19 వేల మంది ఆర్టిజన్లు, 1400 మంది అన్‌స్కిల్డ్ కార్మికులు బుధవారం ఉదయం 9 గంటల నుంచి సమ్మెలో పాల్గొంటారని జేఏసీ కన్వీనర్ సాయిలు, చంద్రారెడ్డి ప్రకటించారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎసఈబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీస్ రేట్ కార్మికులకు జీవో నం.11 ప్రకారం వేతనాలు కల్పించాలన్నారు. సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. విద్యుత్ సంస్థల్లో ఎస్మా చట్టం అమల్లో ఉం దని, దీన్ని ఉల్లంఘించి, ఎవరైనా సమ్మె చేపడితే వారిపై చట్టపరమైన, శాఖాపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించాయి. సంఘాల డిమాండ్లు పారిశ్రామిక ట్రైబ్యునల్ ముందు ఉన్నాయని,

ఈ నేపథ్యంలో ఇచ్చిన సమ్మె నోటీసు చెల్లుబాటు కాదని దక్షిణ డిస్కమ్(ఎస్పీడీసీఎల్) సీఎండీ జితేష్ వి.పాటిల్, ట్రాన్స్‌కో డైరెక్టర్ వి.శ్రీనివాసులు తెలిపారు. హనుమకొండలో భారీ ధర్నా టీవీఏఈజేఏసీ హనుమకొండలోని ఎన్పీడీసీఎల్ కార్యాలయం ఎదుట మంగళవారం భారీ ఎత్తున ధర్నా చేసింది. రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన ఆర్టిజన్లు, అన్‌మ్యాన్డ్, స్పాట్ బిల్డర్ కార్మికులు పాల్గొన్నారు.

## ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

### ఎల్పీజి సరఫరా కంపెనీతో కమిషనర్ సమీక్ష

ఆటో ఎల్పీజీ తెప్పించి బంకుల్లో ఎక్కడా కొరత లేకుండా చూడాలని కంపెనీలకు తెలంగాణ పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. గత వారం రోజులుగా కంపెనీలు మంచి పనితీరు కనబరిచాయని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆటో ఎల్పీజీ సరఫరా చేసే ప్రైవేట్ మార్కెటింగ్ కంపెనీలతో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.



## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ వర్సిటీ అసోసియేట్ డీన్

**ఓ విత్తన సంస్థకు లైసెన్స్ మంజూరు కోసం గోవర్ధన్ రూ.లక్ష డిమాండ్**
**డబ్బు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు**
**ఆయన ఇంట్లోనూ ఏసీబీ తనిఖీలు**
**14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్**



రాజేంద్రనగర్‌లో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసోసియేట్ డీన్ గోవర్ధన్ ఏసీబీ వలకు చిక్కారు. ఒక విత్తన కంపెనీకి లైసెన్సు మంజూరు చేసేందుకుగాను

# కేరళలో బీజేపీ 'జీరో సీట్ల పార్టీ'...

### ఆ పార్టీకి ఓటు వేస్తే వృథా: శశిథరూర్ కీలక వ్యాఖ్యలు



కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో బీజేపీ ఒక 'జీరో సీట్ల పార్టీ' అని, ప్రస్తుతం అసెంబ్లీలో ఆ పార్టీకి ప్రాతినిధ్యం లేదని ఎద్దేవా చేశారు. ఒకవేళ ఆ పార్టీ అద్భుతం చేసి ఒకటి, రెండు లేదా మూడు సీట్లు గెలిచినా, ప్రభుత్వం ఏర్పాటులో మాత్రం బీజేపీ ఏమాత్రం ప్రభావం చూపలేదని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కేరళలో తరచూ పర్యటిస్తున్నప్పటికీ, ఆ ప్రభావం రాష్ట్ర ఎన్నికలపై ఉండదని అన్నారు. "ప్రధాని మోదీ ఇక్కడ ముఖ్యమంత్రి కారు కదా అని ప్రజలకు బాగా తెలుసు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి లభించే ఆదరణ, రాష్ట్ర ప్రభుత్వాన్ని నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించదు" అని థరూర్ విశ్లేషించారు. ఈ నేపథ్యంలో, వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్డీఎఫ్) ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత ఓట్లను బీజేపీకి వేసి వృథా చేసుకోవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మార్పు కోరుకునేవారు యూడీఎఫ్‌కు ఓటు వేయాలని, తద్వారా బలమైన ప్రభుత్వాన్ని

# కేరళలో ముగిసిన ప్రచార హోరు...

కేరళ అసెంబ్లీ ఎన్నికల హోరాహోరీ ప్రచారానికి మంగళవారం సాయంత్రం 6 గంటలతో తెరపడింది. మూడు వారాలకు పైగా సాగిన ఈ ఉత్కంఠభరిత రాజకీయ యజ్ఞం ముగియడంతో రాష్ట్రమంతా ఇప్పుడు ఏప్రిల్ 9న జరిగే పోలింగ్ కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ప్రచార పర్వం ముగియడంతో ఇక బుధవారం రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోనున్నాయి. ప్రచారానికి చివరి రోజైన మంగళవారం కేరళ వీధులు పండుగ వాతావరణాన్ని తలపించాయి. అధికార ఎల్డీఎఫ్, ప్రతిపక్ష యూడీఎఫ్, ఎన్డీఏ కూటములకు చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు భారీ రోడ్ షోలు, డప్పు చప్పుళ్లు, రంగురంగుల ఊరేగింపులతో హోరెత్తించారు. తమ అభ్యర్థే గెలవబోతున్నారన్న ధీమాతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు కనిపించడం ఈ చివరి ఘట్టం ప్రత్యేకత. ఇది కేరళ రాజకీయ సంస్కృతికే ప్రత్యేకం అనదగ్గ రీతిలో, ఒక భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది.



# మరింత పటిష్టంగా కాలేజీ విద్య

సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ–స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశంచేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశిరచుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్దిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్దిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ పక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్దం చేయాలని మార్గనిర్దేశర చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలని సూచించారు. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని.. ఇలాంటివి ఇకపై జరగడానికి వీల్లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నామని...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని వినియోగిస్తున్నామని... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఉంటుందని అన్నారు. ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదని... క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందిని అలర్ట్ చేయాలని సూచించారు. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచి జెండా ఊపి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకీకరణ చేశారని.. ఇందులో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలను, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ప్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని చెప్పారు. పరికరాలు, వాహనాల గురించి ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్న అధికారులను సీఎం అభినందించారు. ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్డ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని.. వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశర చేశారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేవాళ్లమని...ఇప్పుడు మళ్లీ ఆ స్థాయికి రావాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఉందని ప్రస్తావించారు. అన్ని సవాళ్లను అధిగమించి కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి ఉద్యోగాన్ని పక్కాగా ట్రాక్ చేయాలి:

“పరిశ్రమలకు అవసరమైన అన్ని శాఖల అనుమతులు, నిరభ్యంతర పత్రాలను (ఎన్వోసీ) మ్యాపింగ్ చేసి, వాటి పురోగతిని పర్యవేక్షించేందుకు ఒక ట్రాకింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న 787 కంపెనీలను నిరంతరం ట్రాక్ చేస్తూ, అవి కార్యరూపం దాల్చేలా చూడాలి“ అని ఆదేశించారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డ్ (ఈడీబీ)ను మరింత బలోపేతం చేయాలని, ప్రతి శాఖ ఈడీబీ ట్రాకర్‌ను పర్యవేక్షించేందుకు ఒక సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌ను నియమించాలని సూచించారు. ఎంఎస్ఎంఈ పార్కులు, టెక్స్‌టైల్ ఇండస్ట్రీకి పవర్ బ్యాంకింగ్ వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించారు. ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొల్లు రవీంద్ర, పి. నారాయణ, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, పరిశ్రమలు, ఐటీ, నైపుణ్యాభివృద్ధి తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్ లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా–ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

## సొంత బంధువుల ఘాతకుం బంగారం కోసం వృద్దురాలి హత్య

బంగారానికి ఆశపడి సొంత బంధువులే ఓ వృద్ధురాలిని చంపి చెరువులో పాతిపెట్టిన ఘటన పోలీసుల దర్యాప్తులో వెలుగుచూసింది. మంగళవారం స్థానిక వివరాల మేరకు .. చీపురుపల్లి మండలం గొల్లపాలెం గ్రామంలో గొర్లె చిన్నప్పమ్మ (65) ను అదే గ్రామానికి చెందిన ఆమె మేనల్లుడు వరుసైన ఎజ్జుపొరపు రమణ, చందక రమణ అనే ఇద్దరు వ్యక్తులు కలిసి ఆమె బంగారానికి ఆశపడి చంపేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి 23వ తేదీన వృద్ధురాలిని గొల్లపాలెం గ్రామానికి సమీపంలో గల ఒక చెరువులో పాతిపెట్టారు. దీంతో మృతురాలి అల్లుడు రెడ్డి పాపునాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసును ఛేదించారు. ఈ క్రమంలో స్థానిక పోలీసులతోపాటు విజయనగరం, విశాఖపట్నం నుండి ఆర్ ఎఫ్ ఎస్ ఎల్ టీంలు, క్లూస్ టీంలు డి.ఎస్.పి ఎస్ రాఘవులు, సీఐ శంకర్రావుల ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ తవ్విచూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. ఈ సంఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

## మొక్క కొనుగోలు కేంద్రం ప్రారంభం

కూసుమంచి మండలంలోని జీర్ల చెరువులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రఘురాంరెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు నుంచి మొక్కజొన్నను కొనుగోలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. చేగుమ్మ సహకార సంఘం పరిధిలోని పలు గ్రామాల్లో ఉప కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేల్కొన్న స్వప్నమే అమరావతి!

రాజధాని విషయంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని ఒకప్పుడు అంటీముట్టనట్లుగా వ్యవహరించిన కేంద్రం, ఇప్పుడు అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు అంగీకరించిందో అందరికీ తెలుసు. పన్నెండేళ్లుగా ఒక రాష్ట్రానికి రాజధాని అంటూ లేని దుస్థితి ఎందుకు ఏర్పడిందో కూడా అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తూ 12 ఏళ్ల క్రితం పార్లమెంటు నిర్ణయం తీసుకున్నప్పుడు లోక్‌సభ, రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొన్న దృశ్యాలు ఇంకా ప్రజల మనఃఫలకం నుంచి చెరిగిపోలేదు. నాటి వాతావరణానికి పూర్తి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఒక్క వైసీపీ సభ్యులే ఉభయసభల నుంచి వాకౌట్ చేశారు. ఎందుకంటే తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అవలంబించిన వైఖరి వల్లే పార్లమెంటులో అమరావతి విషయమై బిల్లు ప్రవేశపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని వారికి తెలియనిది కాదు. 2024లో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలోకి దిగినప్పుడు చాలామంది ఆశ్చర్యపోయారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అవసరం ఉన్నదా అని పలువురు ప్రశ్నించారు. అయితే ఈ పొత్తు వల్ల ప్రయోజనం ఏమిటో అమరావతి బిల్లు ఆమోదం పొందిన రోజున వారికి అర్థమయ్యే ఉంటుంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత, వైసీపీ పాలనలో ఆగిపోయిన అమరావతి పనులను పునరుద్ధరించేందుకు పూనుకున్నారు. కేంద్రం సహకారంతో ఏడీబీ, ప్రపంచ బ్యాంకు రుణం సాధించారు. ఇంకా అనేక బ్యాంకులు మౌలిక సదుపాయాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. అయితే భవిష్యత్తులో అమరావతి రాజధానిగా కొనసాగుతుందన్న నమ్మకం ఏమిటి? అని కొందరు పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు సందేహాలు వ్యక్తం చేశారు. ఆ సందేహాలను తొలగించేందుకే కేంద్రం సహాయ సహకారాలను చంద్రబాబు అర్థించారు. తెలుగుదేశం పార్టీ కీలక మిత్రపక్షంగా ఉన్న కారణంగా బీజేపీ అగ్రనేతలు ఈసారి ఆయనకు పూర్తి అండగా నిలిచారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిందిగా చంద్రబాబు గత ఏడాది ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్వయంగా అభ్యర్థించిన తర్వాత కేంద్రం అనేక ప్రశ్నలు సంధించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయవిభాగంతో సహా అనేక మంత్రిత్వ శాఖలకు ఒక నోట్ పంపి, వాటి అభిప్రాయాన్ని స్వీకరించింది. చివరకు అటార్నీ జనరల్‌నూ సంప్రదించింది. కొత్త రాజధానిలో ప్రజలు సుఖవంతంగా జీవించేందుకు నిర్ణయించిన ప్రాతిపదిక ఏమిటి, వ్యాపారం సులభతరం అయ్యేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి, అనుసరిస్తున్న అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు, పద్ధతులు ఏమిటి, శాంతి భద్రతల పరిస్థితి ఏమిటి... మొదలైన అంశాలపై ఆరా తీసింది. ఎన్నో తర్జనభర్జనలు, చర్చల తర్వాతే అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు మరో వారంరోజుల్లో ముగుస్తాయనగా ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి పంపిస్తే వెంటనే నిర్ణయం తీసుకుంటామని ప్రధానమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాచారం పంపింది. రాష్ట్రంలో బీజేపీ తరపున మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్ ద్వారా ఈ సమాచారం పంపడం గమనార్హం. మోదీ తలుచుకుంటే కానిదేముంది? అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రాత్రికి రాత్రి నిర్ణయించి బడ్జెట్ సమావేశాల చివరి రెండు రోజుల్లో దానికి చట్ట రూపం కల్పించారు. చంద్రబాబు లాంటి దార్శనిక నేత ఇస్తున్న కీలక మద్దతు మూలంగానే ఇవాళ పార్లమెంటులో అసాధారణ రీతిలో అమరావతికి చట్టబద్ధత లభిస్తోందని జేడీ(యూ) నేత సంజయ్‌కుమార్ ఝాతో పాటు అనేక పార్టీల నాయకులూ ప్రకటించారు. ఏమైనా ఒక రాష్ట్ర రాజధానికి, అసాధారణ రీతిలో పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం తర్వాత భారత ప్రభుత్వ గెజిట్‌లో స్థానం లభించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యసాధకత్వానికి నిదర్శనం. ఇక రాజధానిగా అమరావతి ఉండాలా లేదా అన్న అంశంపై చర్చ లేవనెత్తడం, దాన్ని రాజకీయం చేయాలని చూడడం పూర్తిగా అనవసరం. నిజానికి గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత కేసీఆర్ కొనసాగించినట్లుగా జగన్ ప్రభుత్వం కూడా కొనసాగించి ఉంటే ఇప్పుడు ఈ చర్చ ఉండేదే కాదు. రాజధాని ఎలా ఉంటుంది, వేలాది ఎకరాల్లో ఎలా నిర్మిస్తారు, ఈ నిర్మాణం ఎంతకాలంలో పూర్తవుతుంది... అన్న ప్రశ్నలపై సందేహాలు ఉండడం సహజం. ఎన్నో యుద్ధాల్లో గాయపడి తేరుకుని మళ్లీ పోరాడి గెలిచిన వ్యక్తి చంద్రబాబు. ఆయనలో ఆత్మవిశ్వాసం, అనుభవం మెండుగా ఉన్నది. తనకు దీర్ఘకాలిక దృష్టి కూడా ఉన్నదని ఆయన చాలాసార్లు రుజువు చేశారు. కనుక హ్రస్వ దృష్టితోనో, ప్రతి అడుగునూ తప్పు పట్టే ఆలోచనతోనో చంద్రబాబు నిర్ణయాలను అంచనా వేయలేం. దురదృష్టవశాత్తు మన దేశంలో ప్రతిపక్షాలు మాత్రమే కాదు, విమర్శకులు కూడా నిర్మాణాత్మక వైఖరి వీడి చాలా కాలమైంది. 19952004 సంవత్సరాల మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూసిన వారికి ఆయన సమర్థత పట్ల అనుమానాలు రావు. అప్పటి వరకూ ముఖ్యమంత్రులు ఉపయోగించిన భాష వేరు, ఆయన ఉపయోగించిన భాష వేరు. దేశ రాజధాని ఢిల్లీలో ఒకే రోజు మంత్రులు, వ్యాపారవేత్తలు, విదేశీ ప్రతినిధులు, ప్రపంచ బ్యాంకు అధికారులను కలుస్తూ సుడిగాలిలా ఆయన చేసిన పర్యటనలు, పవర్ పాయింట్ ప్రజంటేషన్లను ఒక విలేఖరిగా ప్రత్యక్షంగా తిలకించాను.

# యూరియా యాప్ పై హర్షం వ్యక్తం చేసిన రైతులు

పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా.. ఈ రోజు నిర్వహించి రైతునేస్తం కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి సచివాలయం నుండి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడిన మంత్రిగారు.. యూరియా యాప్ మరియు యూరియా వినియోగం వంటి అంశాలపై రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో రైతులు అధికంగా పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు, రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. యూరియా యాప్ పై రైతుల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. యూరియా యాప్ తో లైన్లలో నిలబడే బాధ తప్పిందని, ఇంట్లో నుంచే యూరియాను బుక్ చేసుకోని, ఉచిత సమయంలో తెచ్చుకునేందుకు వీలు కలిగిందని, దీంతో సమయం వృథా కాకుండా ఉందని రైతులు యూరియా యాప్ ని కొనియాడారు. భవిష్యత్తులో కూడా యూరియా యాప్ తోనే యూరియా అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని రైతులు కోరారు. రైతుల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని, రైతుల అభిప్రాయాల మేరకే ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రిగారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అధిక యూరియా వాడకం ద్వారా వచ్చే అనర్థాలను రైతులకు మంత్రి వివరించారు. రైతులు తాము పండించే అన్ని పంటలలో పామాయిల్ పంటను కూడా వేయవచ్చని, పామాయిల్ పంటను వేసి కూడా వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు పండించుకోవచ్చని రైతులకు వివరించారు. రైతులందరు పామాయిల్ పంటను వేసినట్లయితే స్థిరమైన అధిక ఆదాయం పొందే వీలుంటుందని అన్నారు. సచివాలయంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు, సర్పంచ్ లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ప్రతిపాదించిన డంపింగ్ యార్డు పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పాల్గొన్నారు.

# విజయన్, మోడీ మంచి మిత్రులు

పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది. ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

# ఆటోల ఎల్పీజీకి కొరత రాకూడదు

గత వారం రోజుల్లో మొత్తం 363 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్పీజీని తెప్పించి సరఫరా చేశారని వివరించారు. మూతపడిన 17 బంకులను మళ్లీ తెరిపించారని పేర్కొన్నారు. గ్యాస్ సరఫరాను పెంచి, మూతపడిన బంకులను మళ్లీ తెరిపించడంలో సూపర్ గ్యాస్ (÷ూబూ।స ఉజీబ), గో గ్యాస్ (ఉనీ ఉజీబ), టోటల్ ఎనర్జీస్ (÷ునీబిజీ ఇని।సణతి।బ), ప్రైమ్ ఫ్యూయల్ (ఖసతిప। ఈబీ।) కంపెనీలు చేసిన కృషిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందనలు తెలిపారు. పని తీరు ఏ మాత్రం మెరుగు పరుచుకోని పలు కంపెనీల పట్ల ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆటో ఎల్పీజీని అధికంగా తెప్పించి, బంకులన్నింటిలో సరఫరా చేయాలని కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతినకుండా ఉండాలంటే ఆటో ఎల్పీజీ సరఫరా ఆగకుండా చూడాలని ఆయిల్ కంపెనీలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఆటో గ్యాస్ కొరత రాకుండా ఉండేందుకు చర్యలు చేపట్టామన్నారు. బంకులకు గ్యాస్ వస్తున్న లెక్కలను పౌరసరఫరాల శాఖ ప్రతి రోజు పర్యవేక్షిస్తుందని కమిషనర్ స్టీఫెన్ రవీందర్ వెల్లడించారు. ఏదైనా సమస్య ఉంటే హెల్ప్ లైన్ 1967కు ఫోన్ చేయాలని సూచించారు.

## ఏసీబీకి చిక్కిన వ్యవసాయ వర్సిటీ అసోసియేట్ డీన్

ఆయన లక్ష రూపాయలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. లైసెన్స్‌కు సంబంధించి ఇంతకు ముందు తొలి విడత రూ.25వేల లంచం తీసుకున్న గోవర్ధన్ తర్వాత మరో రూ.లక్ష కావాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. గోవర్ధన్‌కు బాధితుడు డబ్బు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా మంగళవారం పట్టుకున్నారు. అనంతరం ఎల్‌బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. గోవర్ధన్‌ను ఏసీబీ కోర్టులో హాజరుపరచగా.. ఆయనకు ఏసీబీ కోర్టు న్యాయమూర్తి 14 రోజుల జుడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్‌గూడ జైలుకు తరలించారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 1064కి కాల్ చేయాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ చారుసిన్హా తెలిపారు.

# కేరళలో ముగిసిన ప్రచార హోరు...

చట్టప్రకారం నాయకులందరూ తమ తమ నియోజకవర్గాలకు తిరిగి వెళ్లి, పోలింగ్‌కు ముందు చివరి వ్యూహాలపై దృష్టి సారిస్తారు. ఆ తర్వాత గురువారం (ఏప్రిల్ 9) అసలైన సమరానికి తెరలేస్తుంది. రాష్ట్రంలోని 2.71 కోట్ల మంది ఓటర్లు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం) బటన్ నొక్కి, తమ తీర్పును వెలువరించనున్నారు. ఈ ఎన్నికల బరిలో ముఖ్యమంత్రి పినరయి విజయన్ చారిత్రక విజయంపై కన్నేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి కేరళ రాజకీయాల్లో అపూర్వమైన రికార్డు సృష్టించాలని ఆయన భావిస్తున్నారు. అభివృద్ధి, కొనసాగింపు నినాదాలతో ఎల్డీఎఫ్ ప్రజల ముందుకు వెళ్లింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి మాత్రం గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేస్తోంది. వయనాడ్‌లో ప్రచారం చేసిన ప్రియాంక గాంధీ, ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసొస్తుందని, సునాయాసంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఈసారి కేరళలో తమ ఉనికిని బలంగా చాటాలని చూస్తోంది. 2021లో ఒక్క సీటు కూడా గెలవని ఆ పార్టీ, ఈసారి కచ్చితంగా ఖాతా తెరవడమే కాకుండా, పలు స్థానాలు గెలిచి రాష్ట్ర రాజకీయాల్లో నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి, పినరయి విజయన్ వంటి నేతల మధ్య జరిగిన వాడీవేడీ మాటల యుద్ధం కూడా రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది.

## గౌహతిలో భారీ వర్షం... రాజస్థాన్ రాయల్స్, ముంబై మ్యాచ్ ఆలస్యం

గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మధ్య జరగాల్సిన ఐపీఎల్ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. మంగళవారం మధ్యాహ్నం నుంచి నగరంలో సుమారు మూడు గంటల పాటు భారీ వర్షం కురవడంతో, బర్సపారాలోని అస్సాం క్రికెట్ అసోసియేషన్ స్టేడియాన్ని సిబ్బంది కవర్లతో పూర్తిగా కప్పి ఉంచారు. షెడ్యూల్ ప్రకారం రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కావాల్సి ఉండగా, వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. వర్షం తగ్గుముఖం పట్టడంతో గ్రౌండ్ సిబ్బంది మైదానాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. సూపర్ సాపర్ల సహాయంతో ఔట్‌ఫీల్డ్‌లోని నీటిని తొలగిస్తున్నారు. త్వరలోనే అంపైర్లు మైదానాన్ని పరిశీలించి టాస్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. రాత్రి 8:30 గంటల లోపు ఆట మొదలైతే ఓవర్ల కోత ఉండదని నిర్వాహకులు తెలిపారు.


## వీల్ చైర్స్ మరియు వాకర్స్ అందజేత.

### వాసవీ సేవా సమితి బేతంచెర్ల.



**బేతంచెర్ల ఏప్రిల్ 7 ( నంది పత్రిక).** బేతంచర్ల పట్టణం నందున్న లైఫ్ ఆఫీస్ ఆవరణలో గల ఉచిత ఫిజియోథెరపీ సెంటర్ కు, బేతంచర్ల వాసవి సేవా సమితి వారి ఆధ్వర్యంలో దాతలు మాచర్లరవితేజ,బజనపాటిఅనిల్,బలుసా ఆదిరాజుల ఆర్థిక సహకారంతో 2 వీల్ చైర్ లు మరియు 2 వాకర్ లు అందజేయడం జరిగింది. ఉచితంగా పంపిణీ చేయడంలో ఆర్యవైశ్యులు ఎంతో గొప్ప మనసు కలవారని, మేము అడిగిన వెంటనే రోగుల సహాయార్థం వీల్ చైర్ లు,వాకర్లు అందించిన దాతలకు మరియు వాసవి సేవా సమితి వారికి లైఫ్ ఆఫీస్ మేనేజర్ బ్లడ్ శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరికరాలు శారీరక వైకల్యాలు ఉన్నవారు,చికిత్స అనంతరం కోలుకుంటున్న వారు మరియు వృద్ధులు వంటి రోగులకు ఎంతో ఉపయోగ పడనున్నాయని,ఈ అవసరమైన సహాయక పరికరాలను అందించడం ద్వారా వాసవి సేవా సమితి తమ సామాజిక సేవా నిబద్ధతను చాటు కుందని డాక్టర్ సునీల్ అన్నారు. ఫిజియోథెరపీ కేంద్రం సిబ్బంది మరియు అక్కడ ఉన్నటువంటి రోగులు ఈ సహాయానికి దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లోబేతంచెర్ల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రవితేజ,వాసవి సేవాసమితిసభ్యులుసతీష్, అనిల్,సుధీర్,ఆదిరాజు,అభిమన్యుడు తదితరులు పాల్గొన్నారు.


## వి హెచ్ పి సామజిక సమరసత సమ్మేళనం



**బనగానపల్లె ఏప్రిల్ 7నందిపత్రిక** 8 వతేది బుధవారం సాయంత్రం బనగానపల్లె రవ్వలకొండ హాట్టిముని స్వామి దేవస్థానమందు విశ్వహిందూ పరిషత్ బనగానపల్లి ప్రఖండ వారి ఆధ్వర్యంలో సామాజిక సమరసత సమ్మేళనం ఏర్పాటు చేయబడినదని బనగానపల్లె విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు తెలిపారు. ఈ సమ్మేళనమునకు ముఖ్య అతిథిగా కేంద్రీయ సహా సంఘటన మహా మంత్రి,విశ్వ హిందూ పరిషత్ , న్యూఢిల్లీ వినాయక్ దేశ్ పాండే వస్తున్నారు. కాబట్టి ఈ సమ్మేళనానికి అన్ని కుల సంఘాల ప్రతినిధులు మరియు హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విశ్వహిందూ పరిషత్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ గెలగాని ఓబుల్ రెడ్డి మంగళవారం తెలిపారు. కాబట్టి ఈ సమ్మేళనానికి హిందూ ఐక్యవేదిక సభ్యులందరూ, బనగానపల్లె మండలంలోని అన్ని కుల సంఘాల బాధ్యులు,కార్యకర్తలు హాజరుకావాలని వారు కోరారు ఎస్సీ, ఎస్టీ కులసంఘాల ప్రతినిధులు ఎక్కువమంది తప్పకుండా హాజరుకావాలని కోరుతున్నాము అని బనగానపల్లె ప్రఖండ అధ్యక్ష కార్యదర్శులు రమణారెడ్డి,రాజశేఖర్ రెడ్డి లు తెలియజేశారు

# అంజుమన్ స్ట్రీట్‌లో దొంగల హల్‌చల్!

### ఇంట్లోకి చొరబడి మొబైల్ అపహరణ.. సీసీ కెమెరాల్లో నిందితుడి దృశ్యాలు నిక్షిప్తం




**నంద్యాల, నంది పత్రిక వ్యవసాయ రిపోర్టర్ ఏప్రిల్ 7:** నంద్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర్లో ఉన్న అంజుమన్ స్ట్రీట్‌లో సోమవారం రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా జనావాసాల మధ్య దొంగలు చొరబడుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సోమవారం జరిగిన ఈ ఘటనలో ఒక గుర్తు తెలియని వ్యక్తి అంజుమన్ స్ట్రీట్‌లోని ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో అక్కడ ఉన్న ఖరీదైన మొబైల్ ఫోన్‌ను చాకచక్యంగా దొంగిలించి పరారయ్యాడు. కేవలం ఒక ఇంట్లోనే కాకుండా, సదరు నిందితుడు ఆ చుట్టుపక్కల ఉన్న మరికొన్ని ఇళ్లలోకి కూడా ప్రవేశించేందుకు ప్రయత్నించినట్లు తెలిసింది. వరుసగా ఇళ్ల కిటికీల్లోంచి తొంగిచూస్తూ, లోపలికి వెళ్లేందుకు దారి వెతికాడు. అయితే అక్కడ అనువైన పరిస్థితి లేకపోవడం, ఏమీ దొరక్కపోవడంతో అక్కడి నుంచి మెల్లగా జారుకున్నాడు. ఈ మొత్తం ఉదంతం సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యింది. నిందితుడి కదలికలు కెమెరా దృశ్యాల్లో స్పష్టంగా కనిపిస్తుండటంతో పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, ప్రస్తుతం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్లలో గాలి కోసం, కూలర్ల ఏర్పాటు కోసం తలుపులు, కిటికీలు తెరిచి ఉంచుతున్నారు. దొంగలు ఇదే అదునుగా భావించి లోపలికి ప్రవేశిస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు ఒకరికొకరు హెచ్చరించుకుంటున్నారు. వేసవి కాలంలో నిద్రపోయే సమయంలో కూడా తలుపులు జాగ్రత్తగా బిగించుకోవాలని, అపరిచిత వ్యక్తులు కాలనీల్లో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# ఆరోగ్య పరిశుభ్రత అవసరం



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 7:** ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పరిశుభ్రత ఎంతైనా అవసరమని నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం తోపాటు ఆశాడే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సూపర్వైజర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూఆరోగ్యం కోసం అందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. సైన్స్ యొక్క పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని అన్నారు. శీతల పానీయాల వాడకాన్ని తగ్గించాలని అన్నారు. వేలకు వేడివేడి ఆహారాన్ని భుజించాలని అన్నారు. వేసవి కావడం వల్ల హైడ్రేషన్ కు గురికాకుండా ప్రతిరోజు నాలుగు లీటర్ల మంచినీటిని తాగాలన్నారు. కాల్షియం గురించి మాట్లాడుతూ, శరీరంలో క్యాల్షియం తక్కువ అయితే, కండరాలు చిన్నగా అవుతాయని చేతులు కాళ్లు ముడుచుకొని పోతాయని అన్నారు, నివారణకు విటమిన్ డి క్యాల్షియం మాత్రలను వాడాలని అన్నారు. కాల్షియం ఎక్కువగా అయితే, పంటిపై మచ్చలు , పొడలు ఏర్పడుతాయని, ఎముకలు వంకరగా అయిపోతాయని అన్నారు. దీనికి సంబంధించి ప్యారా థైరాయిడ్ గ్రంధి పరీక్షలు చేయించుకోవాలన్నారు. దానికి తగ్గట్టుగా మందులను వాడుకోవాలని అన్నారు. వేసవి కావడంతో వడదెబ్బ తగిలే అవకాశం ఉందని, ఇందుకు ఓఆర్ఎస్ వినియోగంపై ఆశ వర్కర్లకు సూపర్వైజర్లకు వైద్యాధికారి దినేష్ కుమార్ అవగాహన కల్పించారు. మాతృత్వ సంరక్షణ విషయంపై మాట్లాడుతూ, గర్భవతులు, ప్రసవం అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో ఆశ వర్కర్లకు వివరించారు. గర్భాశయ క్యాన్సర్ల నివారణకు గాను ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యగా హెచ్ పి వి వ్యాక్సిన్ విధానంపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

# ఏబీఎన్ రాధాకృష్ణపై సెటైర్ల వర్షం..

### వైసీపీ నాయకులకు తక్షణమే రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలి

### నెల్లూరు 3వ డివిజన్ వైసీపీ ఇన్చార్జ్ అక్కలరెడ్డి నారాయణరెడ్డి




**నెల్లూరు ఏప్రిల్ 7 నంది పత్రిక:**ఇటీవల ఏబీఎన్ రాధాకృష్ణ కు సంబంధించిన చానల్లో వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి చెబితే వైఎస్ఆర్సిపి నాయకులు వాళ్ల భార్యలను చెల్లెల్లగా చెప్పి వారికి మరో పెళ్లి సంబంధాలు చూస్తారు అని వ్యాఖ్యలపై వైఎస్ఆర్సిపి నాయకులు మూడవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి ఏబీఎన్ రాధాకృష్ణ పై సెటైర్ల వర్షం కురిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజకీయాలలో విమర్శలు ప్రతి విమర్శలు సహజమేనని కానీ ఆడవారిపై అసభ్యకర పదజాలంతో వారిని కించపరచి వారి యొక్క మనోభావాలను దెబ్బతీసే విధంగా వారి ఛానల్లో ప్రసారించడం సిగ్గుచేటని.. ఇలా వ్యాఖ్యానించే వారి జీవితాల్లో కూడా ఆడవారు ఉంటారని వారి మీద ఇటువంటి అపరాధ, అపహాస్య వ్యాఖ్యలను రుద్దితే ఆ బాధ వారికి తెలిసి వస్తుందని. మనసులో కుళ్ళు కుతంత్రాలు పుష్కలంగా నింపుకొని వైసీపీ నాయకులను వారి యొక్క భార్యలను తన ఏబీఎన్ ఛానల్ లో యాంకర్ల ద్వారా బురద చల్లే ప్రయత్నం చేయడం మానుకోకపోతే తీవ్రమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని.. తక్షణమే వైఎస్ఆర్సిపి నాయకులకు మరియు కార్యకర్తలకు ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలని మూడవ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి డిమాండ్ చేశారు.

# కలవర పెడుతున్న ఆత్మహత్యలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 7:** బండి ఆత్మకూరు మండలంలో వరుసగా జరుగుతున్న ఆత్మహత్యల సంఘటనలు అందరినీ కలవర పెడుతున్నాయి. క్షణికా వేషం, మానసిక ఒత్తిడిలతో పాటు తీవ్ర మనస్థాపనతో పలువురు ఆత్మహత్యలకు గురి అవుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన అన్నవరపు వరలక్ష్మి (17) అనే వివాహిత మహిళ మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందింది. ఈ సంఘటన తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. ఐదు రోజుల క్రితం బండి ఆత్మకూరు గ్రామానికి చెందిన మారాసు బాలయ్య (36) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మూర్ఛ వ్యాధితో బాధపడుతూ అనారోగ్యానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వాస్తవానికి బాలయ్య ఆర్థిక ఊబిలో కూ రుకుని పోయాడు. దీనికి తోడు అనారోగ్య సమస్యలు కూడా వెంటాడటంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కట్టుకున్న భార్యను, పదేళ్ల వయసు దాటని ఇరువురు కొడుకులకు తండ్రి ప్రేమను దూరం చేస్తూ పరలోకానికి వెళ్లిపోయాడు. ఇదే గ్రామానికి చెందిన రజక కులానికి చెందిన సుబ్బయ్య (26) మూడు రోజుల క్రితం విజయవాడలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మూడు సంవత్సరాల క్రితమే ఆత్మకూరు మండలంలో ఓ మహిళతో సుబ్బయ్యకు వివాహమైంది. సుబ్బయ్య విజయవాడలో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ ఉన్నాడు. భార్యాభర్తల మధ్య సఖ్యత లేకపోవడంతో తరచూ వీరు ఇరువురు తరచూ గొడవ పడుతూ ఉండేవారని తెలుస్తోంది. కొద్దికాలం క్రితమే బండి ఆత్మకూరుకు చెందిన కొందరు పెద్దమనుషులు ఈ విషయంపై పంచాయతీ నిర్వహించారు. ఇంతలోనే సుబ్బయ్య ఎవరు ఊహించని రీతిలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడి అందర్నీ కలవరపరిచాడు. ఇదే గ్రామంలో హమాలి మహేష్ అనే యువకుడు ఆత్మహత్య ప్రయత్నం చేసి ఆసుపత్రుల పాలై ప్రస్తుతం చికిత్స పొందుతూ ఉన్నాడు. మహేష్ కూడా కుటుంబ కలహాలకు తాళలేక ఆత్మహత్య ప్రయత్నం చేశాడు.

## గ్రామ సభలపై అవగాహన పెంచాలి జనసేన నేత లక్ష్మయ్య పిలుపు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 7 (నంది పత్రిక ):**2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలతో ఏర్పడిన పంచాయతీ పాలకవర్గాల పదవీకాలం 2026తో ముగింపు దశకు చేరుకుంది. ఈ ఐదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎమ్మెల్యే, ఎంపీ నిధులు వంటి పలు వనరులు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటి వినియోగంపై ప్రజలకు సరైన అవగాహన అవసరమని జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య పేర్కొన్నారు.గ్రామ సభలు నిర్వహించడం ద్వారా నిధుల వినియోగం, అభివృద్ధి ప్రణాళికలు ప్రజలకు తెలియజేయడంతో పాటు, వారికి ప్రశ్నించే అవకాశం కల్పించవచ్చని ఆయన అన్నారు. అయితే, చాలా గ్రామాల్లో గ్రామ సభలకు ప్రజల హాజరు తక్కువగా ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ సభలపై అవగాహన కల్పిస్తూ ముందస్తు ప్రకటనలు చేయాలని సూచించారు.టేకురుపేట పంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, పార్టీకి అతీతంగా గ్రామాభివృద్ధి జరగాలని లక్ష్మయ్య అన్నారు. సర్పంచ్ రమణారెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు ఆదర్శప్రాయంగా ఉన్నాయని, ప్రజలు కూడా వాటిని గమనించారని చెప్పారు.మండలంలో సుమారు 17 పంచాయతీలు ఉన్నప్పటికీ, మరికొన్ని పంచాయతీలు తమ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయడంలో వెనుకబడి ఉన్నాయని వి అన్నారు . ప్రతి పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించి, పారదర్శకతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగితేనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దాతృత్వం అభినందనీయం మోమిన్ షబానా

### ముష్టేపల్లి ఆలయానికి ఎమ్మెల్యే పంపిన రూ.50 వేల విరాళం అందజేత

### కూటమి స్ఫూర్తితో ఆలయ అభివృద్ధికి సహకారం

**ఆత్మకూరు, ఏప్రిల్ 7: (నంది పత్రిక)** శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి అభివృద్ధిలోనే కాకుండా, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుండడం అభినందనీయమని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా కొనియాడారు. ఆత్మకూరు మండలం ముష్టేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మంతనాలమ్మ ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం కోసం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిన రూ.50,000/- విరాళాన్ని సోమవారం ఆమె చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో షబానా మాట్లాడుతూ.. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల మనోభావాలకు అనుగుణంగా స్పందిస్తూ, ఆలయ నిర్మాణానికి పెద్ద మనసుతో ఆర్థిక సాయం అందించడం ఆయన సేవా నిరతికి నిదర్శనమన్నారు. కూటమి నేతల మధ్య ఉన్న సమన్వయం, నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధిని ఆమె ఈ సందర్భంగా ప్రశంసలతో ముంచెత్తారు. కూటమి ధర్మాన్ని పాటిస్తూ, ఎమ్మెల్యే పంపిన విరాళాన్ని బీజేపీ కార్యాలయం నుండి అందజేయడం శుభపరిణామమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టీడీపీ అధ్యక్షుడు రవీంద్ర బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాపురం బాషా, మరియు ఇతర కూటమి నేతలు పాల్గొన్నారు



## పట్టణ పొదుపు మహిళా ఆర్పీలతో సమావేశం ఏర్పాటు.



**బేతంచెర్ల ఏప్రిల్ 7 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం బేతంచెర్ల నగర పంచాయితీ కమిషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో బేతంచెర్ల నగరంలోని పొదుపు మహిళా ఆర్పీ లతో సమావేశమును ఏర్పాటు చెయడమైనది. ఇంటి నుంచి వచ్చే వ్యర్థాల నుండి,ఏ విధంగా కంపోస్ట్ తయారు చేయాలో కమిషనర్ వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా,ఒకరోజు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు,వారికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ విభాగం నుంచి ఎ.మధు స్వచ్ఛ సర్వేక్షన్ నుంచి మధు శ్రావణి మెప్మా సీఈఓ మరియు స్వచ్ఛంద కార్పొరేషన్ కోఆర్డినేటర్తదితరులు పాల్గొన్నారు.

## నాగలాపురం సుంకుల పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ



**కర్నూలు నంది పత్రిక.....** గూడూరు మండలం కే.నాగలాపురం గ్రామంలో వెలసిన గ్రామ దేవత సుంకుల పరమేశ్వరి అమ్మవారిని ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీమణి జయసుధ దర్శించుకున్నారు..దర్శనార్థం ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు..అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు... దర్శనం అనంతరం ఆలయ అర్చకులు ఎంపీ సతీమణికి అమ్మవారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో స్థానికి టీడీపీ నాయకులు నాగలాపురం మందుల సుంకన్న, పెంచికలపాడు కర్ణం చిన్న గిడ్డయ్య, కర్ణం యుగంధర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

# అడ్డంకులను అధిగమించి.. ఆవిర్భావ వేడుకలు




## భాజపా నేత మోమిన్ షబానా ధీరత్వం

### పలుచోట్ల ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరణలు

**ఆత్మకూరు: ఏప్రిల్ 7, ( నంది పత్రిక)** భాజపా 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఆత్మకూరు పట్టణం సహా మండల పరిధిలోని గ్రామాల్లో అట్టహాసంగా జరిగాయి. భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. పట్టణంలోని ఎనిమిది ప్రధాన కూడళ్లతో పాటు మండలంలోని ప్రతి గ్రామంలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు.

**ఎదురొడ్డి నిలిచి.. జెండా ఎగురవేసి..** మండలంలోని ఒక గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఉద్రిక్తత సృష్టించేందుకు ప్రయత్నించిన వారితో మోమిన్ షబానా ధీటుగా వాదించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీ వేడుకలు నిర్వహించుకునే హక్కు మాకుంది.. ఇతర ప్రాంతాల్లో లేని అభ్యంతరాలు ఇక్కడే ఎందుకు?" అంటూ గట్టిగా నిలదీశారు. మహిళా నేత అని తక్కువ అంచనా వేసిన వారికి తన చాకచక్యంతో, స్థైర్యంతో షబానా సమాధానమిచ్చారు. ఎంతో సంయమనంతో వారిని ఒప్పించి, జెండా ఆవిష్కరణ పూర్తి చేయడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆమె చూపిన నాయకత్వ పటిమ స్థానికంగా చర్చనీయాంశమైంది.

**ప్రజా సంక్షేమమే లక్ష్యం షబానా** అనంతరం జరిగిన సమావేశంలో షబానా మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో భాజపా కీలక పాత్ర పోషిస్తోందని, సామాన్యుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. పార్టీ విధివిధానాలు ప్రతి గడపకూ చేరుతున్నాయని, కార్యకర్తలు మరింత అంకితభావంతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు సుబ్బయ్య ఆచారి, బజారప్ప, శేష గౌడ్, రాఘవేంద్ర గౌడ్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున గౌడ్, గోవర్ధన్ రెడ్డి, సాంబ గౌడ్, రవీంద్రారెడ్డిలతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# నాయకుడే ప్రజాసేవకుడైన వేళ..

### స్వయంగా తానే దోమల నివారణకు మురుగునీటి కాలువలో స్ప్రే.

### మూడోవ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డిపై స్థానికుల హర్షం వ్యక్తం




**నెల్లూరు ఏప్రిల్ 7 నంది పత్రిక :** నెల్లూరు సిటీ పరిధిలోని మూడవ డివిజన్ నందు గల దీనదయాల్ నగర్ లో ఇళ్ల మధ్య మురుగునీటి కాలవల్లో నిలిచిన మురికి నీటిపై అధిక సంఖ్యలో దోమలు స్థావరాలు ఏర్పాటు చేసుకొని జనావాసంలోకి వెళ్లి ప్రజలను కుడుతూ అనారోగ్య పరిస్థితులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో నగర వైసిపి ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు స్థానిక వైసీపీ ఇన్చార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి సోమవారం నాడు స్వయంగా తానే దోమల పిచికారి మందును స్ప్రే మిషన్తో పిచికారి చేసి అన్ని కాలువలలో స్ప్రే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో గల మూడవ డివిజన్లోని పలు వీధులలో మురుగనీటి కాలువలలో ఉన్న దోమల ప్రజలను కుట్టి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలతో అస్తవ్యస్తం అవుతున్న నేపథ్యంలో ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు నగర వైసిపి ఇన్చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ విధంగా నాయకుడే ప్రజాసేవకుడై ప్రజల యొక్క శ్రేయస్సు కొరకు వీధి వీధి తిరిగి మురికి కాలవలో దోమల మందు పిచికారి చేసి స్ప్రే చేయడంపై స్థానిక ప్రజలు అక్కల రెడ్డి నారాయణరెడ్డిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07. (నంది పత్రిక ):**రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల నష్టపోతున్న రైతులకు అండగా నిలిస్తే, పోలీసులతో నిర్బంధాలు పాతడం సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ తీవ్రంగా ఖండించారు.నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వెలువరిస్తున్న కాలుష్యంతో పంట పొలాలు దెబ్బతిని రైతులు కుదేలవుతున్నారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని అణచివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రాజకీయ పెత్తందార్ల ముఠాలు సామాన్య రైతులను ప్రశ్నించనీయకుండా అడ్డుకుంటున్నాయని విమర్శించారు. రైతులకు అండగా నిలిచిన వారిపై పోలీసులను ప్రయోగించడం అప్రజాస్వామికమని ధ్వజమెత్తారు. "రాజకీయ నాయకులకు, పోలీసులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే.. కాలుష్య బాధితులకు నష్టపరిహారం ఇప్పించేందుకు ప్రయత్నించాలి. అది చేతకాకపోతే శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులకు సహకరించాలి కానీ, ఇలా అడ్డదారులు తొక్కితే సహించే ప్రసక్తి లేదు" అని ఆయన హెచ్చరించారు. నిర్బంధాలు పెరిగే కొద్దీ ఉద్యమం మరింత ఉధృతం అవుతుందే తప్ప ఆగిపోదని బాబా ఫక్రుద్దీన్ స్పష్టం చేశారు.

# చంద్ర చటర్జీకి చిత్ర అక్షర నివాళి





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 06 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కళారత్న చింతలపల్లె కోటేష్ వందేమాతరం గేయ రచయిత బంకిం చంద్ర చటర్జీ వర్ధంతిని పురస్కరించుకొని మరియు వందేమాతరం గీతం 150 సంవంత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏ3 డ్రాయింగ్ చార్ట్ మీద కలర్ పెన్నులతో, వాటర్ కలర్స్ పెయింటింగ్స్ తో ఇండియా మ్యాప్ ను మన జాతీయజెండా రంగులైన కాషాయం, తెలుపు, ఆకుపచ్చ లతో వేశారు. అలాగే వందేమాతరం గేయ రచయిత చంద్ర చటర్జీ చిత్రాన్ని వేసి, ఆయన వ్రాసిన వందేమాతరం పూర్తి గేయాన్ని వ్రాసారు. అలాగే ఇండియా మ్యాపు చుట్టూ వందేమాతరం అనే నినాదాలు వ్రాసారు. వందేమాతరం అంటే మాతృ భూమి కి వందనం అనే అర్థం. అందుకే "వందేమాతరం మాతృభూమికి వందనం "అనే నినాదాలు వ్రాసారు. ఇలా అన్ని కలిపి రెండువేల నూట ఇరవై అక్షరాలతో (2,120) వ్రాసి ఆ మహనీయునికి చిత్ర అక్షర నివాళులు అర్పించారు. ఈ చిత్రం వేయడానికి మూడు గంటల సమయం పట్టిందన్నారు.ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ భారతదేశంలోని దేశభక్తి గేయమైన వందేమాతరం గేయాన్ని ప్రతి భారతీయుడు గౌరవించి పాడాలి."వందేమాతరం "అనే నినాదం స్వాతంత్ర సమరంలో గొప్ప స్ఫూర్తి నిచ్చింది. ప్రతి పోరాట యోధుడు వందేమాతరం అంటూ నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్య పరిచారు. వందేమాతరం గీతంలో మంచి భావం వుంది. ఓ మాతృభూమి(భారత మాత )నీకు వందనం. జల దారాలతో నదులు,మంచి పండ్లతో, మలయా పర్వతాలతో, పంటలతో పచ్చదనంతో శోభిల్లుతున్న మా మాతృభూమికి వందనం. ఇలా మన మాతృభూమిని ధైవం గా భావిస్తూ, దేశభక్తి ని, మన ఐక్యతను, మన దేశం గొప్ప తనాన్ని చాటి చెప్పిన గేయం. ఎన్నో మంచి అర్థాలు వున్న గేయం. ఇటువంటి మంచి దేశభక్తి గేయాన్ని అందించిన ఆ మహనీయునికి వందనం.ఇటీవల తెలంగాణ అసెంబ్లీ లో వందేమాతరం గేయం పాడుతున్నప్పుడు ఎం ఐ ఎం పార్టీ ప్రజా ప్రతినిధులు బయటికి వెళ్లడం చాలా బాధాకరం, దురదుష్ట కరం.మనమంత భారతీయులం. మతాల కన్నా దేశభక్తి మిన్నా. అన్ని మతాల వారు వందేమాతరం గేయాన్ని గౌరవించాలి.స్వాతంత్ర సమరం లో స్వాతంత్ర పోరాట యోధులు గా అన్ని మతాల వారు వున్నారు.వందేమాతరం గేయం ప్రతి భారతీయుడు ఆలపించాలి. వందేమాతరం..వందేమాతరం... భారత్ మాతకీ జై.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహణ




**వెలుగోడు, ఏప్రిల్ 07 (నంది పత్రిక):** స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీవిహెచ్ఎ సహకారంతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైద్యాధికారులు డా. అనూష, డా. సులోచన, డా. భానుప్రకాశ్, పాల్గొని వారు మాట్లాడుతూ, 1948 ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) స్థాపనతో ప్రారంభమైన ఈ దినోత్సవం, ప్రస్తుతం 7 సంవత్సరాలు పూర్తి చేసుకొని ప్రపంచ ఆరోగ్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. "ఆరోగ్యం కోసం కలసికట్టుగా విజ్ఞానానికి అండగా నిలబడదాం" అనే నినాదంతో, శాస్త్రీయ ఆధారిత ఆరోగ్య పరిష్కారాలకు డబ్ల్యూ హెచ్ ఓ. ప్రపంచ ఐక్యతకు పిలుపునిస్తోందన్నారు. మానవ, జంతు మరియు పర్యావరణ ఆరోగ్య పరిరక్షణలో శాస్త్రీయ సహకారం ఎంతో ముఖ్యమని, ప్రపంచ ఐక్యత ద్వారా ఆరోగ్య సంక్షోభాలను సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉందని వివరించారు. యూనివర్సల్ హెల్త్ కవరేజ్, మానసిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, మలేరియా, డెంగ్యూ వంటి వాతావరణ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ జే. ముర్తుజావలి మాట్లాడుతూ, డబ్ల్యూహెచ్ఓ సహకారాల గ్లోబల్ ఫోరం ఏప్రిల్ 7 నుండి 9 వరకు నిర్వహించబడుతుందని, ఇందులో సుమారు 800 శాస్త్రీయ సంస్థలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి వ్యక్తి అనారోగ్య సమస్యలపై వైద్యుల సలహాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రమైన గాలి, నీరు, పోషకాహారం తీసుకోవడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్టార్ యూత్ అసోసియేషన్ సంస్థ సభ్యులు కే. ఖాదర్ వలి, లక్ష్మి, వైద్య సిబ్బంది మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కిషన్ మోర్చా .

### నంద్యాల జిల్లా కార్యదర్శిగా చెల్లా .



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07. (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా బిజెపి మోర్చా కార్యదర్శిగా

బిజెపి కిషన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి మరియు జిల్లా కమిటీ సభ్యులు కార్యకర్తలు మంగళవారం నాడు ఉదయం 11 గంటలకు సింగవరం గ్రామానికి చెందిన వడ్డే చెల్లా గురప్ప వడ్డే చల్ల వెంకటమ్మ కుమారుడు చల్ల వెంకటేశ్వర్లు కు నియామక పత్రం అందించారు. జిల్లా ఉపాధ్యక్షులు చల్ల మధు చిరంజీవి రెడ్డి వడ్డే బాలరాజు వడ్డే శంకర్ వడ్డే పల్లపు రాము వారి ఆధ్వర్యంలో కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా చల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నియామక పత్రం అందించారు. నా పని దినాన్ని రోజు రైతుల పక్షాన రైతు సమస్యలపై పోరాడి రైతు పథకాలపై అవగాహన చేస్తానని మన కేంద్ర పథకాలను లబ్ధిదారులకు అందేలా కృషి ప్రయత్నం చేసి భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషిచేసి నా నాయకత్వ పట్టికను నిరూపించుకుంటానని మనస్ఫూర్తిగా ప్రజలకు రైతులకు ఆశిస్తున్నాను అన్నారు . కేంద్ర ప్రభుత్వం అమ్ములు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని గ్రామ స్థాయి నుండి వాటిని మరింత బలోపేతం చేయడానికి కొంచేపు సమర్థం పెంపొందించి ప్రజా సమస్యలపై సమర్థవంతంగా స్పందిస్తానని అన్నారు. జనరల్ సెక్రెటరీ సాయి దత్తు చిరంజీవి రెడ్డి మరియు జిల్లా కార్యదర్శి బాలరాజు బిజెపి కిసాన్ మోర్చా ఓ బి సి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసంలో సర్పంచుల పాత్ర చిరస్మరణీయం: ఎంపీపీ గోకుల లక్ష్మి




## పదవీ విరమణ చేసిన సర్పంచులకు ఘన సన్మానం మెమొంటోల ప్రదానం

**నందిపత్రిక –ప్యాపిలి** గ్రామ పంచాయతీల అభివృద్ధిలో సర్పంచులు పోషించిన పాత్ర ఎంతో కీలకమని, ఐదేళ్ల పాటు వారు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్యాపిలి మండల పరిషత్ అధ్యక్షురాలు గోకుల్ లక్ష్మి కొనియాడారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా, మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దిలీప్ చక్రవర్తి, మెట్టు వెంకటేశ్వర రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నిజాముద్దీన్, ఎర్రిస్వామి,ఏవో వెంకటేశ్వర్లు,ప్యాపిలి మేజర్ సర్పంచ్ చెవిటి లక్ష్మీదేవి పాల్గొన్నారుఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య నిర్వహణ, ప్రభుత్వ పథకాలను అర్హులైన పేదలకు చేరవేయడంలో సర్పంచులు అహర్నిశలు శ్రమించారని పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలకు తెగించి గ్రామస్థులను కాపాడుకోవడంలో సర్పంచులు ముందున్నారని గుర్తు చేశారు.పదవీ విరమణ చేసిన ప్రతి సర్పంచ్‌కు ఎంపీపీ గోకుల లక్ష్మి వ్యక్తిగతంగా మెమొంటో అందజేసి, శాలువాతో సత్కరించారు. పదవిలో ఉన్నా లేకున్నా గ్రామ సమస్యల పరిష్కారంలో నిరంతరం భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. వీరు సర్పంచులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను ప్రశంసించారు. అదేవిధంగా అధికారులు తరపున సర్పంచులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అధికారులకు, సర్పంచులకు మధ్య ఉన్న సమన్వయం వల్లే మండలంలో అనేక అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. తమను గౌరవించినందుకు సర్పంచులు ఎంపీపీ గోకుల లక్ష్మి ఇతర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ఏఈ ప్రభాకర్ రెడ్డి,ఎన్ఆర్జిఎస్ ఏపీవోలు రవీంద్ర, శ్రీవిద్య,పిఎస్ ముంతాజ్ బేగం,మాజీ సర్పంచులు మహేశ్వర్ రెడ్డి,జరిబండ సుబ్బారెడ్డి,అనిల్, ఉషారాణి, రంగస్వామి,మోహన్,రామూర్తి,దస్తగిరి మండల పరిషత్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# రాఘవరెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి సంతాపం

**నందిపత్రిక –ప్యాపిలి** ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామానికి చెందిన ప్రముఖులు రాఘవరెడ్డి హఠాన్మరణం పట్ల డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన రాఘవరెడ్డి నివాసానికి చేరుకుని, వారి మృతదేహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాఘవరెడ్డి మరణం ఆ కుటుంబానికే కాకుండా గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం శోకసప్తప్త స్థితిలో ఉన్న కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ఆ కుటుంబానికి భగవంతుడు తగిన ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఎమ్మెల్యే వారితో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుమర్రి రామకృష్ణ, సుదర్శన్, రాము,శంకర్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**క్షయ వ్యాధి నుండి కోలుకుంటున్న 25 మందికి 35 వేల రూపాయల విలువ చేసే పోషకాహార సరుకుల కిట్ల పంపిణీ.**

**ఐఎంఏ ద్వారా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం: నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్.**

**క్షయ వ్యాధి రహిత భారత్ సాధించడమే లక్ష్యం: ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ**

**ప్రభుత్వాసుపత్రిలో నాణ్యమైన క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందిస్తున్నాం: నంద్యాల క్షయ వ్యాధి వైద్యాధికారి డాక్టర్ అంకిరెడ్డి**

**నంద్యాల సిటీ బ్యూరో ఏప్రిల్ 7 ( నంది పత్రిక )** మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకుని,స్థానిక మధుమణి ఆసుపత్రి ప్రాంగణంలో నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సమన్వయంతో క్షయ వ్యాధి నుండి కోలుకుంటున్న 25 మందికి నంద్యాల ఐఎంఏ వైద్యుల ఆర్థిక సహకారంతో మూడు నెలలకు సరిపడా 35 వేల రూపాయల విలువగల పోషకాహార సరుకుల కిట్లను అందజేయడం జరిగింది.




నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఐఎంఏ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర మాజీ ఐఎంఏ అధ్యక్షులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి క్షయ వ్యాధి అధికారి డాక్టర్ అంకిరెడ్డి, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ చిత్తలూరు మణిదీప్ పాల్గొని పోషకాహార సరుకుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్షయ వ్యాధి రహిత భారతదేశం సాధించడమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, వైద్య సంఘాలు సంయుక్త కృషి చేస్తున్నాయని, క్షయ వ్యాధిగ్రస్తులు మందులతో పాటు పోషకాహార విలువలు గల ఆహారం తీసుకోవడం ద్వారా త్వరితగతిన కోలుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. డాక్టర్ అంకిరెడ్డి మాట్లాడుతూ రోగులకు ఈ పోషకాహార సరుకుల కిట్లను స్వచ్ఛంద సంస్థల సహకారంతో జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సమన్వయంతో ప్రతినెల పంపిణీ చేస్తున్నామని,క్షయ వ్యాధి రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యంత నాణ్యమైన మందులను ఉచితంగా అందజేస్తున్నామని,బయట కొనుక్కోవలసిన అవసరం లేదని వివరించారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమ నిర్వహణ కు సహకరించిన నంద్యాల జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ శారదా బాయ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ,ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ లలిత, ఐఎంఏ నంద్యాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ చిత్తలూరు మణిదీప్, జిల్లా క్షయ వ్యాధి నివారణ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చూస్తాం

**- ఎంపిడిఓ మేరీ**



**కొత్తపల్లి - నంది పత్రిక:** వేసవిలో నీటి సరఫరా చేసేందుకు అంతరాయం లేకుండా చూస్తామని ఎంపీడీఓ మేరి సూచించారు.మండల కేంద్రంలోని తాండమల్లే శ్వర స్వామి ఆలయం వద్ద ప్రధాన పైపులైన్ లీకేజి మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైపుకు ఏర్పడిన లీకేజీని తొలగించి కొత్తపైపు వేసి లీకేజీ సమస్యలేకుండా చేయించామన్నారు. గ్రామంలో నీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ప్రజలు సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరించే దిశకు కృషి చేస్తామన్నారు

# 77 శాతం గాలికుంటు వ్యాధుల కార్యక్రమం




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 7:** బండి ఆత్మకూరు మండలంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం 77 శాతం అయిందని వెలుగోడు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం బండి ఆత్మకూరు పశు వైద్య కార్యాలయాన్ని సందర్శించి, ఆసుపత్రిలోని మందులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం గత నెల మార్చి 16న ప్రారంభమైందని, ఈనెల 14వ తేదీతో కార్యక్రమం ముగుస్తుందని చెప్పారు. బండి ఆత్మకూరు మండలంలో 13000 తెల్ల నల్ల పశువులు ఉన్నట్లుగా గుర్తించడం జరిగిందని అన్నారు. వీటిలో 9600 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు సంబంధించి 77 శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని అన్నారు. మిగతా 33 శాతాన్ని ఈనెల 14వ తేదీలోగా పూర్తి చేయమని సిబ్బందిని ఆదేశించడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పశు వులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పశువులకు ఉచితంగా వేయడం జరిగిందని అన్నారు. ఇందుకు సంబంధించి ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. వ్యాధి నిరోధక టీకా వేసిన ప్రతి పశువుకు భారత్ పశు ధన్ యాప్ లో నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏడిఏ వెంకటేశ్వర్లు నిర్వహించిన సమీక్ష సమావేశంలో పశువైద్యాధికారి అనూష వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వేదావతి ప్రాజెక్ట్‌పై అత్యవసర స్పందన అవసరం

**ఆలూరు ప్రాంతానికి వేదవతి ప్రాజెక్ట్ సంజీవిని లాంటిది**

**కర్నూలు ప్రాజెక్టులను విస్మరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**అభివృద్ధికి కీలకమైన ప్రాజెక్ట్‌పై డీసీసీ ఆందోళన**

**కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ**

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూలు జిల్లా ఆలూరు, హాలహర్వి తదితర మండలాలు సహా పరిసర ప్రాంతాల అభివృద్ధికి అత్యంత కీలకమైన వేదావతి ప్రాజెక్ట్ అమలులో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, జాప్యం మరియు పరిపాలనా నిర్లక్ష్యంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ), కర్నూలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది అని జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ అన్నారు. వారు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తే ఈ ప్రాంతంలోని వేలాది మంది రైతులకు సుమారు 80 వేల ఎకరాల ఆయకట్టు అమలు లోకి వస్తుంది ఎందరికో జీవనాధారమైన ఈ ప్రాజెక్ట్ సాగునీటి సదుపాయం కల్పించడం, భూగర్భ జలాల స్థాయిని పెంపొందించడం మరియు కరువు ప్రభావితమైన ఈ ప్రాంతాల అభివృద్ధికి కీలకంగా ఉండగా, పలుమార్లు హామీలు ఇచ్చినా ప్రాజెక్ట్ పురోగతి నిరాశాజనకంగా ఉండటం విచారకరం. ఈ ఆలస్యం రైతుల పంటలు, జీవనోపాధి మరియు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది అని, ఇది ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది అని అన్నారు. కాబట్టి ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై తక్షణ సమీక్ష చేపట్టి, ఆలస్యానికి కారణమైన అంశాలను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పనులను వేగవంతం చేసి స్పష్టమైన టైమ్‌లైన్‌తో ప్రజలకు పారదర్శక సమాచారం అందించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ గట్టిగా డిమాండ్ చేస్తోందని క్రాంతి నాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు



ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు డివి సాంబశివుడు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే రాఘవేంద్ర రెడ్డి, మరియు స్థానిక నాయకులు ఆలూరు మండల కన్వీనర్ పూల రామాంజినేయులు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ లక్ష్మన్న, ఆలూరు మండల సీనియర్ నాయకులు బంగారు వీర ప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి కేపీ రహీమ్ బాషా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్, హత్తిబెలగల్ పఠాన్ సద్దాం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు బాలింతలు చంటి బిడ్డలను ఎండ వేడిమి నుండి కాపాడుకోండి

**ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ కే వెంకటేశ్వర్లు**



**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** కర్నూల్ మెడికల్ కాలేజీలో ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గర్భవతులు బాలింతలు చంటి బిడ్డలను ఎండవేడిమి & వాతావరణ పరిస్థితుల నుండి జాగ్రత్తగా చూసుకోవాలని అడిషనల్ డీఎంఈలు, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పిటల్ సూపర్డెంట్ లు డాక్టర్ కే చిట్టి నరసమ్మ, డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీ యందు కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఆర్ట్ కాంపిటీషన్, క్విజ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనకు ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలంలో చంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తగినంత నీరు త్రాగడం, సూర్యరశ్మి నుంచి రక్షణ తీసుకోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని వివరించారు.అదేవిధంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కాలేజీ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఆరోగ్య సందేశాలను ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా “స్వచ్ఛత ఆరోగ్యానికి పునాది”, “నిరోధమే ఉత్తమ చికిత్స” వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సిందియా శుభప్రద, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పుష్పలత డాక్టర్ ప్రవీణ డాక్టర్ వైష్ణవి డిసి హెచ్ఎస్ డా. స్వర్ణకుమారి, లెక్చరర్ సురేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు పీజీలు యూజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# భూగర్భ జలమట్టం పెంపుకు సమగ్ర చర్యలు తీసుకోండి

**వాగులు, చెరువుల పునరుద్ధరణతో జలసంరక్షణకు ప్రాధాన్యం**

**జలధార-జలహారతి పనులను వేగవంతం చేయండి**

**ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 07(నంది పత్రిక):-** జిల్లాలో భూగర్భ జలమట్టాన్ని గణనీయంగా పెంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో “జలధార - జలహారతి” కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా భూగర్భ శాఖ అధికారి రఘురాం, జలవనరుల శాఖ అధికారి శివ శంకర్, డ్వామా పీడీ సూర్యనారాయణ మూర్తి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మేజర్ ఇరిగేషన్ పరిధిలో 215.8 టీఎంసీలు, మీడియం ఇరిగేషన్ కింద 37.59 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్ కింద 330 చెరువుల ద్వారా 5.5 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉన్నట్లు తెలిపారు. ఈ జలవనరులన్నింటినీ క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, యథావిధిగా పునరుద్ధరించడం ద్వారా భూగర్భ జలాల స్థాయి క్రమంగా పెరుగుతోందని వెల్లడించారు. ట్యాంకులను అనుసంధానం చేయడం ద్వారా జలపాత వ్యవస్థ (కాస్కేడ్) మరింత బలోపేతం అవుతుందని,



బేసిన్ కనెక్టివిటీ ద్వారా జలమట్టం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. వాగులకు నీరు సరఫరా చేసే మార్గాల్లో అడ్డంకిగా ఉన్న చెట్లను పూర్తిగా తొలగించాలని, లేకపోతే నీటి నిల్వ సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇందుకు అవసరమైన పనులను ఉపాధి హామీ పథకం ద్వారా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఉపాధి హామీ పనులను శాతం వంద పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే వాగులు, చెరువులపై ఉన్న ఆక్రమణలను వెంటనే గుర్తించి తొలగించేందుకు తహశీల్దార్లు తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ పనుల అమలులో కార్మికులను సమృద్ధిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా చేపల పెంపకాన్ని అభివృద్ధి చేయడంతో పాటు బంజరు భూములను సాగులోకి తీసుకురావచ్చని, పశుగ్రాసం పెంపు మరియు చెరువుల పరిసర ప్రాంతాల్లో పచ్చదనం పెంపునకు ఇది దోహదపడుతుందని కలెక్టర్ వివరించారు. అదనంగా, విద్యుత్ వినియోగాన్ని తగ్గించే చర్యలపై కూడా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

# అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు....

**విజిబుల్ పోలీసింగ్ ద్వారా క్షేత్రస్థాయిలో డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ....**

**నంద్యాల క్రైం, ఏప్రిల్07(నంది పత్రిక):-** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. ప్రజలకు భద్రతకు భరోసా కలిగించడంతో పాటు, అసాంఘిక కార్యకలాపాలను ముందస్తుగానే గుర్తించి అడ్డుకునేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రద్దీ ప్రాంతాలలో, పట్టణ శివారు ప్రాంతాలలో, సున్నిత ప్రాంతాల్లో పోలీస్ బలగాల ఉనికిని పెంచి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగే అవకాశమున్న ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఇతర రహస్య ప్రదేశాల్లో జరుగుతున్న అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించి, తక్షణమే స్పందిస్తూ సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈ సాంకేతిక పర్యవేక్షణ ద్వారా ఎలాంటి చట్ట వ్యతిరేక ఘటనలు జరగకుండా ముందస్తు నిరోధ చర్యలు అమలు చేస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు జిల్లాలో శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలు చేపడుతోంది. మరియు సమాజంలో శాంతి మరియు సుస్థిరతను పరిరక్షించేందుకు కృషి చేస్తున్నారు.





# మీడియా ప్రతినిధుల కోసం మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరం**

**ఆరోగ్యంపై అవగాహన పెంపే లక్ష్యం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, ఏప్రిల్ 07(నంది పత్రిక):–** జిల్లాలోని మీడియా ప్రతినిధుల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి ఏర్పాట్లపై డీఎంహెచ్‌ఓను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా జర్నలిస్టులు ఎప్పటికప్పుడు తీరిక లేని జీవితాన్ని గడుపుతున్నందున, వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. ఈ నేపథ్యంలోనే మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా ఈ ఉచిత ఆరోగ్య తనిఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా "ప్రివెంటివ్ హెల్త్ కేర్" (ముందస్తు ఆరోగ్య సంరక్షణ)పై అవగాహన పెంపు చాలా కీలకమని, మీడియా మిత్రులకు సరైన ఆరోగ్య జ్ఞానం ఉంటే అది సమాజంలో విస్తృత స్థాయిలో ప్రజలకు చేరుతుందని అన్నారు. అందువల్ల మీడియా ప్రతినిధులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ శిబిరంలో రక్తపరీక్షల అనంతరం నిపుణ వైద్యులు జర్నలిస్టులకు ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్య సేవలు అందించడం విశేషం.

**హెల్త్ క్యాంపులో నిర్వహించిన పరీక్షలు:** రక్తపోటు, ఈసీజీ, ఎక్స్‌రే, సీబీపీ ఎల్ఎఫ్టీ ఆర్ఎఫ్టీ లిపిడ్ ప్రొఫైల్, ర్యాండమ్ బ్లడ్ షుగర్, సీరం ఎలక్ట్రోలైట్స్, హెచ్ఐవి, హెచ్బిఎస్ఏజీ, హెచ్సివి వంటి స్క్రీనింగ్ పరీక్షలు, అలాగే కంప్లీట్ యూరిన్ ఎగ్జామినేషన్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డీసీహెచ్ఎస్ డా. లలిత, గైనకాలజిస్టులు డా. అనూష, డా. అయేషా, పీడియాట్రిషన్ డా. అనిత, సైకియాట్రిస్ట్ డా. శరత్ చంద్ర, జనరల్ మెడిసిన్ వైద్యులు డా. ప్రియాంక, డా. శైలజ, కార్డియాలజిస్ట్ డా. క్రాంతి, సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డా. ప్రసన్న లక్ష్మీ, డా. శ్రీజ, డా. కాంతారావు నాయక్, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు, సమాచార పౌరసంబంధాల శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి పంపిణీ

**రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి**



**కుప్పం, ( నంది పత్రిక) ఏప్రిల్ 7 :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ కనమ పచ్చార్లపల్లి గ్రామం లో గోవిందన్ కన్నెగి కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 4లక్షల 34 వేల రూపాయలు ఆర్థిక భరోసా రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి అందించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ తోడుగా ఉండి ఆపద సమయంలో ఆదుకుంటుందన్నారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ... తమ కుటుంబానికి అండగా నిలబడిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కు, సహకరించిన నియోజకవర్గ, మండలం, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం కే ఎస్ ఎస్ సభ్యులు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్,రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, రెస్కో డైరెక్టర్ మురళి, యూనిట్, కో యూనిట్ ఇంచార్జి లు శివకుమార్, మునిరత్నం, మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక పార్టీ అధ్యక్షులు బీరప్ప, బూత్ ఇంచార్జి వినోద్, మాజీ సర్పంచ్ దేవేంద్ర, స్థానిక సమన్వయ కమిటీ సభ్యులు, వెంకటాచలం, తిమ్మప్ప, రమేష్, రామప్ప, రామస్వామి, గణపతి, రైతు మాజీ అధ్యక్షులు రాజా, శరవణ తదితరులు పాల్గొన్నారు.

# పసురపాడు సచివాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మద్యం సేవించి విధులకు హాజరుడ పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్**

**ఆన్లైన్ హాజరు లోపండ సిబ్బందికి షోకాజ్ నోటీసులు**

**"స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డ్" కార్యక్రమ డిప్యూటీ ఎంపీడీఓ పై చార్జెస్ ప్రేమ్**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల/గోస్పాడు, ఏప్రిల్ 07(నంది పత్రిక):–** జిల్లాలో ప్రభుత్వ సేవల అందజేతను మెరుగుపరచడం, కార్యాలయాల్లో క్రమశిక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం గోస్పాడు మండలం పసురపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. సేవల నాణ్యతపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశించారు. తనిఖీ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి మద్యం సేవించిన స్థితిలో విధులకు హాజరైనట్లు కలెక్టర్ గమనించారు. వెంటనే పోలీసుల సహాయంతో బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, 100 మిల్లీలీటర్లకు 65 మిల్లీగ్రాముల ఆల్కహాల్ స్థాయి నమోదైనట్లు తేలింది. ఈ నేపథ్యంలో క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణించి సంబంధిత సెక్రటరీపై తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా, సచివాలయంలో ఆన్లైన్ హాజరు నమోదు చేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే "స్వర్ణ గ్రామ – స్వర్ణ వార్డ్" కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎంపీడీవోపై చార్జీలు ఫ్రేమ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# వ్యభిచార కేంద్రాలుగా పుణ్యక్షేత్రాలు.

**-మంత్రాలయంలో అడుగడుగునా ప్రైవేటు వసతి గృహాలు.**

**-స్పందన లేని పోలీసు అధికారులు.**

**మంత్రాలయం ఏప్రిల్07 (నందిదినపత్రిక ప్రతినిధి)** చతుర్యుగాల చరిత్రను సంతరించుకొన్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం. ఇక్కడ జగద్గురువులు శ్రీరాఘవేంద్ర యతీంద్రులు సజీవంగా బృంధావనస్తులై భక్తులకు ఆభయహస్తాన్ని అందిస్తూ ఉన్నాడు. అందుకే 'పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ వ్రతాయచ. భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవే– అంటూ భక్తులు శ్లాగించడం గమనార్హం. ఇంతటి విశిష్టత కల్గిన మంత్రాలయంలో అడుగడుగునా ప్రైవేటు వసతిగృహాలు రూపుదిద్దు కొన్నాయి.శ్రీరాఘవేంద్రస్వామి మఠానికి చెందిన పలు వసతి గృహాలు ఉన్నాయి. దూర ప్రాంతాల నుంచి పుణ్యక్షేత్ర మైన మంత్రాలయంకు వచ్చే భక్తులు ముందుగానే మంత్రాలయంలో శ్రీమఠం వసతి గృహాల్లో అద్దె గదులు రిజర్వు చేసుకోవడం షరా మామూలైంది. దీంతో ప్రైవేటు వసతి గృహాలకు యువతీ యువకులు జంటలు జంటలుగా రావటం

# ఆరోగ్యం కోసం ఏకమవుదాం.

# విజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలుద్దాం

**- సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.**




**కర్నూలు నంది పత్రిక....**ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన సంక్షేమ శాఖ – సెట్కూరు ఆధ్వర్యంలో కర్నూలు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈవో డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రజలను విజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.ఆరోగ్యం కోసం ఏకమవుదాం. విజ్ఞానశాస్త్రానికి మద్దతుగా నిలుద్దాం" అనే ఇతివృత్తంతో, ఈ సంవత్సరం ప్రజలందరు జంతువులు, మొక్కలు మరియు భూగోళం యొక్క ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో శాస్త్రీయ సహకారానికిన్న శక్తిని చాటిచెప్పలాన్నారు.రక్తదానం, అవయవదానం లపై ఉన్న అపోహలను తొలగించి అవగాహన పెంపొందించి ప్రజలను చైతన్యవంతులను చేయవలెనని కోరారు.ప్రభుత్వ నర్సింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.మంజుల గారు మాట్లాడుతూ ఆరోగ్యం మనకు అత్యంత ముఖ్యమైన విషయం అని నేడు చాలా మంది ప్రజలు జీవనశైలి, రకరకాల వ్యాధులు మరియు వాతావరణ మార్పులకు సంబంధించిన ఆరోగ్య సమస్యల కారణంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని . ప్రజలు తమ స్వీయ సంరక్షణ పద్ధతులను మరియు ఇతరుల సంరక్షణ పట్ల వారి విధానాలను మూల్యాంకనం చేసుకోవడానికి సహాయపడటానికే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నర్సింగ్ విద్యార్థినులకు వక్తృత్వ,వ్యాసరచన, పోస్టర్ తయారీ పోటీలను నిర్వహించారు. విజేతలకు జ్ఞాపికలు, ప్రశాంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమ అనంతరం విద్యార్థులు మరియు సెట్కూరు సిబ్బంది వారు కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల నోడల్ అధికారిణి వైదూర్యం మరియు చీూా ప్రోగ్రామ్ అధికారిణి శ్రీదేవి సెట్కూరు సిబ్బంది శ్యామల, నిదీష్, శ్రీనివాస సింగ్ మొదలగువారు పాల్గొన్నారు.




# గనులు, క్వారీల నిర్వహణపై దృష్టి సారించాలి..!





**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7 నంది పత్రిక** జిల్లాలో గనులు, క్వారీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి.. నిబంధనలను అతిక్రమించే వాటిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మైనింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. జిల్లాలో మైనింగ్ క్వారీల నిర్వహణ, ప్రధాన ఖనిజ బ్లాకుల కార్యాచరణ, భూ షెడ్యూల్/వర్గీకరణ/కడాస్ట్రల్ ప్రత్యేకతలతో పాటు రెవెన్యూ చీూజల సమస్యలు తదితర అంశాలపై.. జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి సంబందిత అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా స్థాయి స్క్రీనింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో విరివిగా ఉన్న ఖనిజ నిక్షేపాలను ఆర్థిక వనరుగా సద్వినియోగం చేసుకోవడంలో ప్రత్యేక దృష్టి సారించాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని గనులు నిర్వహణలో ఉన్నాయి..? నిర్వహణలో ఉన్న అన్ని క్వారీలకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..? నిబంధనలకు లోబడి నిర్వహణలో ఉన్నాయా..? అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పటిస్తున్నారా..? సామాజిక బాధ్యత, వార్షిక రాబడి, ఆదాయం తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు.

మైన్స్, క్వారీలకు సంబంధించి.. పెండింగ్ లో ఉన్న వాటికి టెండర్ నోటిఫికేషన్ ఇవ్వాలని, రెవెన్యూ, పర్యావరణ, అటవీ సంబంధిత పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కారంకు చర్యలు చేపట్టాలన్నారు. అడిటింగ్ రిపోర్ట్ కూడా విధిగా అందజేయాలన్నారు. స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో అందులో భాగంగా జిల్లాలోని గనుల నిర్వహణ పనితీరుపై సమీక్షించి.. కొత్తగా గుర్తించిన 6 ఇసుక రీచులకు నోటిఫికేషన్ జారీచేసేందుకు జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. దీంతో జిల్లాలోని 6 కొత్త ఇసుక రీచుల నిర్వహణకు టెండర్లను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల ఆర్డీవోలు మురళి, చంద్ర మోహన్, చిన్నయ్య, "కుడా" సెక్రెటరీ శిరీష, మైన్స్ డిడి సుబ్రమణ్యం, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ సుధ, మైన్స్, పర్యావరణ, అటవీ, విజిలెన్స్, రెవెన్యూ సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో గుర్తుతెలియని శవం లభ్యం

**-మత్స్యకారున్ని చంపి కృష్ణానదిలో వేసిన వైనం**

**-భయాందోళనలో మత్స్యకారులు**



**కొత్తపల్లి – నంది పత్రిక:** మండల పరిధిలోని సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో గుర్తుతెలియని శవం లభ్యమైంది. మంగళవారం సంగమేశ్వరం సమీపంలోని బిలం కాంచమ్మ గుడి క్రింది భాగంలో గోపాదం ప్రాంతంలో కృష్ణానదిలో కుల్లిన స్థితిలో ఉన్న ఓ మత్స్యకారుని శవం కనిపించింది. ఓ మత్స్యకారున్ని చంపి కృష్ణానదిలో వేసిన వైనం మండలంలో నెలకొంది. సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు సీఐ సురేష్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి ఎస్ఐ. జయశేఖర్లు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకొని నదిలోని శవాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనపై వారు మాట్లాడుతూ కృష్ణానదిలోని శవం వైజాగ్ చెందిన మత్స్యకారునిదా, ఇక్కడి ప్రాంతం వారిదా అని తెలియాల్సి ఉందన్నారు. కాగా చేతులు, కాళ్ళు కట్టివేసి ఉండడం వంటిపై దెబ్బలు ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే హత్యగా కేసునమోదు చేసుకొని విచారణ చేపట్టామన్నారు. ఇది ఇలా ఉండగా ఈ సంఘటనతో కృష్ణానది వెంట ఉన్న మత్సకారులు భయాందోళనకు గుర అవుతున్నారు. ఎప్పుడు ఏమి జరుగుతుందో అన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి సంఘటనలో ఈ మండలంలో సంవత్సరంలో కనీసం మూడు అయిన జరగడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

వైజాగ్, రాజమండ్రి, శ్రీకాకులం, గుంటూరు, విజయవాడ వైపు నుంచి కొందరు. మధ్యవర్తులు పనిలేని వారికి డబ్బులు ఎరగా వేసి నెలం రూ.15 ఇస్తామని చెప్పి ఇక్కడి దళారులకు అప్పజెప్పి వారితో వెట్టిచాకిరి చేయిస్తూ, వారికి డబ్బులు ఇవ్వకుండా చేస్తున్నారని కొంత మంది మత్స్యకారులే అనుకోవడం విశేషం. ఎవరైనా డబ్బులు అడిగా, పనిచేయలేక పారిపోవాలని ప్రయత్నించిన ఇలా హమార్చి కృష్ణానదిలో పడవేసి ప్రమాదంగానో, ఆత్మహత్యగానో చిత్రీకరిస్తారాని అందరికి తెలిసిన బహిరంగ నగ్న సత్యమే. అయితే సంబంధిత అధికారులు ఈ సఘటనలను ఎందుకు నిషేదించలేక పోతున్నారానే దానిపై సర్వత్ర విమర్శలు నెలకొన్నాయి. ఏదీ ఏమైనా ఇప్పుడైనా ఈ గుర్తుతెలియని మత్స రున్ని ఎవరు చంపి ఇలా చేశారో గుర్తించి కఠి శిక్షపడేలా చేయాలని తోటి మత్సకారులు కోరుతున్నారు

# ఆదాయానికి మించిన ఆస్తులు... దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి అరెస్ట్

ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కాళింగిరి శాంతిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు అరెస్ట్ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో మంగళవారం ఆమె నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు నిర్వహించాయి. ఈ తనిఖీల్లో భారీగా అక్రమాస్తులు బయటపడటంతో ఆమెను అదుపులోకి తీసుకున్నారు. శాంతిని విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి ఏప్రిల్ 21 వరకు రిమాండ్ విధించారు. దాంతో ఆమెను విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.

# కల్లూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత

## ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి జగన్నాథం

**కర్నూలు ప్రతినిధి నందిపత్రిక** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల సమితి ఆధ్వర్యంలో ఆటో ప్రచార జాత ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగనాథం జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామీణ పేద కూలీలకు చిన్న సన్నకారు రైతులకు అండగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను రద్దు చేసింది. కొత్తగా విబిజి రాంజీ పథకం ప్రవేశపెట్టింది ఈ పథకంలో ఎలాంటి హక్కులు లేనటువంటి దీనిని అమలు చేయడం ద్వారా గ్రామీణ పేదలు కూలీలు ఉపాధి హక్కు కోల్పోయి పరిస్థితులు దాపరించాయి. 2014 లో మోడీ కేంద్రంలోకి అధికారం చేపట్టిన వారి నుండి ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కేటాయింపులు పోత పెడితే వచ్చారు అదే సమయంలో కార్పొరేట్ వర్గాలకు పన్ను రాయితీలు రుణ బకాయిల రద్దు లక్షల కోట్ల రూపాయలు దోచి పెట్టారు. ఉపాధి హామీ పథకం ప్రారంభించే నాటికి సుమారు రెండు కోట్ల మందిగా ఉన్న లబ్ధిదారులసంఖ్య ప్రస్తుత 20 కోట్లకు చేరుకుంది. చట్టంలో నిర్దేశించినట్లు 100 రోజుల పని ఉపాధి కల్పన ఆచరణలో 50 రోజులకు పరిమితయింది కానీ కొత్త చట్టంలో 125 పని దినాలు కలుపిస్తావని పేర్కొనడం, పని దినాలు పెంచామని గొప్పలకు చెప్పుకోవడం అలాగే రోజువారి వేతనం 270 నుండి240 రూపాయలకు తగ్గించడం పుండు మీద కారం చల్లి బ్రమలు కల్పించడమే ఇన్ని కోట్ల మంది ఉపాధి హామీ పనుల కోసం వస్తున్నారంటే దానికి కారణం గ్రామీణ ప్రాంతాలలో వేరే పనులు దొరకకపోవడమే మనదేశంలో గ్రామ ప్రాంతాల్లో ప్రజలు ఎంతటించడం లేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రాంత ప్రజానికానికి జీవనాడైనా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మరోపదం చేయడానికి బదులు మోడీ ప్రభుత్వం



వికసిత భారత్ గ్యారంటీ రోజ్గార్ అజీవక్ మిషన్ ద్వారా ఉసురు తీస్తుంది కావున ఈ చట్టాన్ని జి రామ్ జి వెంటనే రద్దు చేసి గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి బి బి రాముడు, రైతు నాయకులు పుల్లన్న, పెద్దటేకూరు భాష, బోయ ఆంజనేయులు తదితర రైతు రైతు కూలీలు పాల్గొన్నారు.

# సర్వం కోల్పోయాం పట్టించుకోండయ్యా అంటూ..

## మోకాళ్లపై భిక్షాటన తో శ్రీశైలం ముంపు బాధితులు నిరసన.



**నందికొట్కూరు ఏప్రిల్ 7( నంది పత్రిక)** గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలైనా శ్రీశైలం ముంపు బాధితుల ఆవేదనను పట్టించుకోకపోవడం బాధాకరమని, 98జీవో అమలు చేసి ఉద్యోగాలు ఇస్తామంటూ చెప్పిన హామీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం నిలబెట్టుకోవాలని శ్రీశైలం ముంపు బాధితుడు జయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని శ్రీశైలం నీటి ముంపు బాధితులు తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ చేస్తున్న రిలే నిరాహార దీక్షలో 13వ రోజుకు చేరుకున్నాయి. 13వ రోజు వినూత్న రీతిలో ముంపు బాధితులు మోకాళ్ళపై కూర్చొని బిక్షాటన చేస్తూ సర్వం కోల్పోయాం... రాష్ట్ర ప్రజలకు వెలుగులు నింపాం మా జీవితాలకు వెలుగు లేదని ఆవేదనతో కూడిన నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముంపు బాధితులు జయన్న మాట్లాడుతూ రాష్ట్రంలో శ్రీశైలం ప్రాజెక్టు నుండి 8 లక్షల హెక్టార్ల భూమికి, 1470 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో రాష్ట్రం వెలుగులతో ఉండడంలో శ్రీశైలం ముప్పు బాధితుల త్యాగం మరువలేనిదన్న విషయాన్ని పాలకులు గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలకు వెలుగులు నింపి మా జీవితాలకు వెలుగు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 1986 ఏప్రిల్ 15న ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని 98 జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని, నేటికి 44 సంవత్సరాలు పూర్తయిన ఆ జీవో ద్వారా నేటికి న్యాయం జరగలేదన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం లోని 44 గ్రామాల ప్రజలు తమ సర్వస్వం కోల్పోయి చెట్టుకొకరు పుట్టకొకరు వివిధ ప్రాంతాలకు వెళ్లి పోషణ భారమై దీనమైన స్థితిలో బతికేస్తున్నారంటూ .. నేటిది సంపూర్ణమైన న్యాయం జరగకపోవడం వల్ల ముంపు బాధిత కుటుంబాలు మానసిక బెదకు గుర్రై 32 మంది ఆత్మహత్యలు చేసుకుని చనిపోవడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. ఇకనైనా కూటమి ప్రభుత్వం శ్రీశైలం ముంపు బాధితులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదుకోకపోతే ఆత్మహత్యలు శరణ్యమని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో శ్రీశైలం ముంపు బాధితులు రాజారాం, రవి అయ్యా, వెంకటేశ్వర్లు, జమ్మన్న, వెంకటేశులు, శైలజాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



## ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్

**తిరుపతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 6:నంది పత్రిక** మున్సిపల్ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. గోగురాజు పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పెన్షనర్స్ అసోసియేషన్ రాయలసీమ రీజినల్ సర్వసభ్య సమావేశం మంగళవారం తిరుపతిలోని శ్రీవారి సన్నిధి సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. గోగురాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు మరియు అసోసియేషన్ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి కార్పొరేషన్ రెవెన్యూ ఆఫీసర్ కే.ఎల్. వర్మ మాట్లాడుతూ.. గతంలో 010 పద్దు ద్వారా జీతాలు సాధించుకున్న ఐక్యమత్యాన్ని గుర్తు చేస్తూ, రిటైర్డ్ ఉద్యోగులకు మున్సిపల్ కౌన్సిల్లో కో-ఆప్షన్ మెంబర్గా అవకాశం కల్పించేలా అసోసియేషన్ కృషి చేయాలని సూచించారు. అనంతరం అధ్యక్షుడు గోగురాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేసి, సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని పేర్కొన్నారు. పెన్షనర్ల సమస్యలను వెంటనే గుర్తించి, వాటి పరిష్కారానికి అసోసియేషన్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ ఇప్పటివరకు అసోసియేషన్ సాధించిన విజయాలను వివరిస్తూ, పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి సభ్యులందరూ కలిసి రావాలన్నారు. రాష్ట్ర కోశాధికారి జి. వేణుగోపాలస్వామి మాట్లాడుతూ.. కాకినాడ, రాజమండ్రి కార్పొరేషన్ల నుండి 200 మందిని జీవిత సభ్యులుగా చేర్చి ఆదర్శంగా నిలిచారని, మిగిలిన మున్సిపాలిటీలు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని కోరారు. సమావేశం ముగింపులో పెన్షనర్ల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ముందు పలు డిమాండ్లను ఉంచుతూ తీర్మానాలు చేశారు. మున్సిపల్ రిటైర్డ్ ఉద్యోగుల కమ్యూటేషన్ మంజూరు చేసే అధికారాన్ని జిల్లా ఆడిట్ అధికారులకు కల్పించాలనీ, పెన్షన్ మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని తొలగించేలా కమిషనర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వెంటనే 12వ పే రివిజన్ కమిషన్ను ఏర్పాటు చేయాలి. పెన్షనర్లకు 30% మధ్యంతర భృతిని మంజూరు చేయాలి.బకాయి పడిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి నరసింహామూర్తి, నవాబ్ జానీ, మునిస్వామి, వెంకట రామయ్యలతో పాటు తుని, కాకినాడ, రాజమండ్రి, భీమవరం మరియు రాయలసీమ జిల్లాల నుండి సుమారు 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

# నందికొట్కూరులో 14, 15 తేదీల్లో ఏఐటీయుసీ జిల్లా మహాసభలు.

**వి రఘురామ్మూర్తి. ఏఐటియుసి నంద్యాల జిల్లా అధ్యక్షులు.**

**పగిడ్యాల మండలంలోని పలుగ్రామాల్లో కరపత్రాల పంపిణీ**



**నందికొట్కూరు ఏప్రిల్ 7 ( నంది పత్రిక )** ఏప్రిల్ 14,15 తేదీల్లో నంద్యాల జిల్లా నందికొట్కూరు లో నిర్వహించనున్న ఏఐటియుసి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్,ఆంజనేయ నగర్, ముచ్చుమర్రి, బీరవోలు, పగిడాల, సంకిరేనీపల్లి ,ప్రాతకోట గ్రామాల్లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు రఘురామమూర్తి మరియు నాయకులు. పర్యటించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.రఘురాం మూర్తి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక లోకం పోరాడాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తున్నాయని, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు ఈ జిల్లా మహాసభలే వేదిక కానున్నాయని వారు పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కీమ్ వర్కర్లు, హమాలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఆటో కార్మికులు మరియు వివిధ రంగాల కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. భారీ కార్మిక ప్రదర్శనను, బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఏఐటియుసి తాలూకా కో కన్వీనర్ హంద్రీనీవా శ్రీనివాసులు, పగిడాల మండల నాయకులు మా భాష, కొమ్ము వెంకటేశ్వర్లు, చాంద్ భాషా, అబ్దుల్ రహ్మాన్, శేఖర్ ,దౌలత్ భాష,ఖాజా హుస్సేన్,అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు, నంది పత్రిక**...నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం నిర్వహణ, వీబీ జీ రామ్ జీ పథకం అమలు గురించి ఇరిగేషన్, డ్వామా శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, వీబీ జీ రామ్ జీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి నిల్వలను పెంపొందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి సమర్థ వినియోగం, కొత్త కుంటలు, చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి, భూగర్భ జలాల పెంపు, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులను గుర్తించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనుల గుర్తింపుపై ఇరిగేషన్, డ్వామా అధికారులతో చర్చించారు.వీబీ జీ రామ్ జీ పథకం పకడ్బందీ గా అమలు చేయాలని కలెక్టర్ డ్వామా అధికారులను ఆదేశించారు. వేసవిలో కూలీలకు అత్యధికంగా పనులు కల్పించాలన్నారు.సమావేశంలో ఇరిగేషన్ ఎస్ ఈ బాల చంద్రా రెడ్డి, డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ అధినేత డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు వెంకటరమణ కాలనీ రామలింగేశ్వర నగర్ పార్కు నందు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి హాజరయ్యారు. జడ్జి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ మరియు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అలాగే ఉచిత కంటి మరియు హెల్త్ చెకప్ లను చేయించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. అనంతరం డాక్టర్ జయప్రకాష్ కంటి వైద్య నిపుణులు మరియు జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ రంగనాథ్, యుగంధర్,కార్డియాలజీ డాక్టర్ ప్రమోద్ కుమార్,చిల్డ్రన్ స్పెషలిస్ట్ రమేష్ ల ఆధ్వర్యంలో కాలనీ వాసులకు కంటి మరియు హెల్త్ చెకప్ లను ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ మెంబర్స్ లయన్ గోపీనాథ్, లయన్ మురారి శంకరప్ప, లయన్ కే డి జే బాబు, మంజునాథ, రాజేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో మొత్తం 150 మందికి పైగా ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారని డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.

# ఐ వి ఆర్ ఎస్ కాల్స్ తో డిజిటల్ అసిస్టెంట్ బలి

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఏప్రిల్ 7** : ఐ వి ఆర్ ఎస్ ( ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్స్ సిస్టం) నొక్కులు ఓ డిజిటల్ అసిస్టెంట్ కు చిక్కులు తెచ్చిపెట్టాయి. పరిస్థితి సస్పెండ్ చేసేదాకా వచ్చింది. అయితే తనను అన్యాయంగా సస్పెండ్ చేశారని, ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నంద్యాలకు చెందిన ఎన్ రాము బండి ఆత్మకూరులో నివాసం ఉంటూ గడివేముల మండలం కరిమెద్దెల గ్రామంలో ని సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ గా గత ఎనిమిది నెలల కాలం నుండి విధులు నిర్వహిస్తూ ఉన్నారు. ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్స్ సిస్టం ద్వారా వచ్చిన అభిప్రాయ సేకరణలో నివేదిక ఆధారంగా ఈనెల 2వ తేదీన తనను సస్పెండ్ చేశారని రాము ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మ్యూటేషన్ కానీ మ్యూటేషన్ కరెక్షన్ గాని దరఖాస్తు చేసే సమయంలో రెవిన్యూ అధికారి సంతకాన్ని ఎప్పుడూ కూడా అడగలేదని అన్నారు. ఇప్పటివరకు 911సర్వీసులను స్వర్ణ గ్రామమునకు అందించి అందులో 75 మ్యూటేషన్ 83 మ్యూటేషన్ కరెక్షన్ అప్లై చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో ఎక్కడా కూడా గ్రామా రెవిన్యూ అధికారి సంతకం లేదని అడగలేదని పేర్కొన్నారు. సర్వీసుల ద్వారా జమైన మొత్తం ఎప్పటికప్పుడు సంబంధిత ఖాతాలో జమ చేయడం జరిగిందని అన్నారు. స్వర్ణ గ్రామంలో 5.30 నుండి6.00 సమయం వరకు సాయంకాల సమయంలో కూడా సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. సచివాలయ పరిధిలోనే కాకుండా మీ, సేవలో కూడా మరి ఏదైనా సరే ఇతర సచివాలయంలో కూడా అప్లై చేసినటువంటి ముటేషన్ల కానీ ముటేషన్ కరెక్షన్లకు కానీ అది కరిమెద్దుల భూమి అయి ఉంటే వాటికి కూడా వచ్చిన కాల్స్ కు కరిమెద్దల స్వర్ణ గ్రామంలో ఉన్నటువంటి డిజిటల్ అసిస్టెంట్ ఎటువంటి బాధ్యత కూడా ఉండదని పేర్కొన్నారు. తాను కరిమెద్దల సచివాలయంలో 8 నెలల కాలం నుండి పనిచేస్తూ ఉంటే, ఏడాది కాలం నుండి వచ్చిన ఇంట్రాక్టివ్ వెరిఫికేషన్ రెస్పాన్స్ సిస్టం ద్వారా వచ్చిన కాల్స్ ను పరిగణలోకి తీసుకొని తనను సస్పెండ్ చేయడం సబబుగా లేదంటూ డిజిటల్ అసిస్టెంట్ రాము ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు.



## రాబోయే 48 గంటలు ఎక్కడివారు అక్కడే...

## ఇరాన్లోని భారత పౌరులకు కేంద్రం ఎమర్జెన్సీ అలర్ట్

ఈ రాత్రి తాము చేయబోయే దాడులతో ఓ నాగరికత ముగిసిపోతుందని, ఈ రాత్రి ప్రపంచ చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిపోతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ కు తీవ్ర హెచ్చరిక జారీ చేయడం పట్ల భారత కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్లో నివసిస్తున్న భారత పౌరుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో టెహ్రాన్లోని భారత రాయబార కార్యాలయం అత్యవసర హెచ్చరికలను జారీ చేసింది. రాబోయే 48 గంటల పాటు భారతీయులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడివారు అక్కడే ఇళ్లకు పరిమితం కావాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన డెడ్లైన్ సమీపిస్తుండటంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ హెచ్చరికలను భారతీయులందరూ తక్షణం పాటించాలని ప్రభుత్వం కోరింది. రాయబార కార్యాలయం జారీ చేసిన సలహాలో పలు కీలకమైన సూచనలు ఉన్నాయి. “తదుపరి 48 గంటల పాటు మీరు ఎక్కడ ఉన్నారో అక్కడే ఉండండి. అనవసరంగా బయటకు రావద్దు. ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సైనిక స్థావరాలు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి సున్నితమైన ప్రాంతాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. బహుళ అంతస్తుల భవనాల్లో నివసించే వారు పై అంతస్తుల్లో ఉండవద్దు“ అని స్పష్టం చేసింది. అత్యవసరంగా రహదారి ప్రయాణాలు చేయాల్సి వస్తే, తప్పనిసరిగా రాయబార కార్యాలయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించింది. ఇప్పటికే ఎంబసీ ఏర్పాటు చేసిన వసతి గృహాలు, హోటళ్లలో ఉన్నవారు తమ గదులను విడిచి బయటకు వెళ్లవద్దని, అధికారులతో నిరంతరం టచ్లో ఉండాలని కోరింది.

హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలని లేదా ఒప్పందానికి రావాలని, లేనిపక్షంలో ఏప్రిల్ 7-8 తేదీల్లోగా ఇరాన్లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై తీవ్ర దాడులు తప్పవని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ రాత్రికి ఇరాన్ జాతి మొత్తం తుడిచిపెట్టుకుపోతుందని కూడా ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు.

# వంగిన కరెంటు స్తంభం స్థానికుల్లో ఆందోళన

**వెలుగోడు, మార్చి 07 (నంది పత్రిక):** వెలుగోడు పట్టణంలోని అమ్మవారి శాల సమీపంలో ఉన్న కరెంటు స్తంభం వంగడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు పడిపోతుందోనని భయంతో రోజువారీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమస్యను క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ దృష్టికి రాగ, ఆయన గ్రామ కార్యదర్శి మల్లి నరేంద్ర మరియు నడిపి సామన్నతో కలిసి పరిశీలించారు. అనంతరం ఈ విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర నాయక్కు తెలియజేశారు.స్పందించిన ఏఈ రవీంద్ర నాయక్, సమస్యను గుర్తించి త్వరలోనే వంగిన కరెంటు స్తంభాన్ని మార్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. స్థానికులు ప్రమాదం సంభవించ ముందే స్తంభాన్ని మార్చాలని అధికారులను కోరుతున్నారు.



# ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకిపోయేలా చూడాలి




**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, నంది పత్రిక....**ప్రతి నీటి చుక్కను భూమిలోకి ఇంకిపోయేలా చూడటమే "నీటి భద్రత" పథకం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.మంగళవారం కలెక్టరేట్ నుండి "నీటి భద్రత- సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమ నిర్వహణపై సంబంధిత శాఖల జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. బోర్ వెల్స్ ద్వారా లేదా ఇతర మార్గాల ద్వారా భూగర్భ జలాలను తప్పనిసరిగా పెంచుకోవాలన్నారు. గతంలో వర్షాకాలానికి ముందు 8 మీటర్లు, తర్వాత 3 మీటర్లుగా ఉన్న ప్రమాణాలను, ఇప్పుడుమీటర్లక మీటర్లకు తగ్గించారన్నారు. అందువల్ల మనం నీటిని మరింత పొదుపుగా వాడాలన్నారు. పాత చెరువులు, ఫీడర్ ఛానల్స్, కాలువలను పునరుద్ధరించాలన్నారు. పూడిక తీయడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులు చేపట్టాలన్నారు. ఒక చెరువు నుండి మరో చెరువుకు అనుసంధానం ఉండేలా చూడాలని, తద్వారా నీరు వృథా కాకుండా నిల్వ ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ట్యాంకు, ప్రతి ఫీడర్ ఛానల్ పని చేయాలని, అన్నింటిలోనూ నీళ్లు వెళ్లాలన్నారు. ఎక్కడైనా వర్షం పడితే మునిగిపోయే ప్రాంతాలు ఉంటే అలా మునిగిపోకుండా ఆ నీరు ఎక్కడి నుండి వస్తుందో గమనించి, అక్కడ ఏదైనా తాత్కాలికంగా వాటర్ ట్యాంక్ లాంటిది కట్టగలమా అని ఆలోచన చేయాలన్నారు. చీ=జు+టా లో భాగంగా మ్యాన్-డేస్ అన్నీ కూడా ఈ పనులకు అనుసంధానం చేయాలన్నారు. 12వ తేదీ నాటికి పనులు గుర్తించి, 15వ తేదీ యాక్షన్ ప్లాన్ తయారుచేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. మనకు తుంగభద్ర ఉపనదిగా ఉందని, ఈ ఉపనది పరిధిలో దాదాపు 35 చెరువులు (క్యాస్కేడ్లు) ఉన్నాయన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి ఒక కార్యాచరణ ప్రణాళిక అవసరం అన్నారు. పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, నీటిపారుదల శాఖ మరియు ఏపీవో లు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామ పెద్దలతో మాట్లాడి, గత 20-30 ఏళ్లుగా నిండకుండా పాడుబడిన చెరువులను గుర్తించడం చాలా ముఖ్యం అన్నారు. గుర్తించిన చెరువుల్లో పూడిక తీయడం, పొదలను తొలగించడం లాంటివి చేయాలన్నారు. చెరువు కట్టలను బలోపేతం చేయాలని మరియు అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలన్నారు. చెరువులకు నీటిని అందించే కాలువల్లో పూడిక తీయడం ద్వారా వర్షపు నీరు నేరుగా చెరువుల్లోకి చేరేలా చూడాలన్నారు. చెరువు సామర్థ్యం సరిపోక నీరు వృథా అవుతుంటే, కొత్తగా కృత్రిమ చెరువులను నిర్మించవచ్చన్నారు. "నీటి భద్రత" కార్యక్రమం పురోగతిని ప్రతి వారం సమీక్షించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్, ఎంఐ విభాగాలకు చెందిన ఏఈలు తప్పనిసరిగా ఎంపీడీఓలు మరియు ఏపీఓలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. మన జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జలాల మట్టం 6.6 మీటర్లు ఉందన్నారు. కోసిగి మండలంలో భూగర్భ జలాలు అత్యంత లోతుకు పడిపోయాయి, కాబట్టి అక్కడ నీటి సంరక్షణ పనులు చాలా కీలకం అన్నారు. పెద్దకడుబూరులో నీటి మట్టం కేవలం 2 మీటర్ల వద్ద ఉండి మెరుగైన స్థితిలో ఉందన్నారు. పంటల దిగుబడి తగ్గడం మరియు రాబడి సరిగ్గా లేకపోవడం వల్ల ప్రజలు వలసలు వెళ్తున్నారని, దీనిని అరికట్టడానికి అగ్రికల్చర్ మరియు అనుబంధ శాఖలు ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ పై దృష్టి సారించాలన్నారు. రైతులు ఒకే రకమైన పంట కాకుండా 3-4 రకాల పంటలు వేయాలని, పశుపోషణ పెంచుకోవాలని మరియు డ్రిప్ ఇరిగేషన్ పద్ధతులను వాడాలని వారికి ఈ విషయాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడైపోయిన చెక్ డ్యామ్‌లను రిపేర్ చేయడంతో పాటు, చెరువు కట్టల మరమ్మతులు, పూడికతీత పనులు, ముళ్ల పొదల తొలగింపు వంటివి చేపట్టాలన్నారు. అలాగే గతంలో ఉన్న వాగులు, వంకలు ప్రస్తుతం ఆక్రమణకు గురై ఉంటే, రెవెన్యూ సిబ్బంది సహాయంతో వాటిని తొలగించాలన్నారు. ఆ వాగుల ద్వారానే వర్షపు నీరు చెరువుల్లోకి చేరుతుందన్నారు. ఇలా నిరుపయోగంగా ఉన్న వాటన్నింటినీ బాగు చేసుకుంటే, జిల్లాలో భూగర్భ జల మట్టం పెరుగుతుందన్నారు. ఎండిపోయిన లేదా పని చేయని బోరు బావులను తిరిగి పునరుద్ధరించడం చాలా ముఖ్యం.అన్నారు. ఈ నీటి సంరక్షణ చర్యల వల్ల బోరు బావుల్లో నీటి మట్టం పెరిగే అవకాశం ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ గత పదేళ్లలో కింద మంజూరైన నీటి సంరక్షణ పనులన్నింటినీ గుర్తించాలని జాయింట్ కలెక్టర్ వీణా లను ఆదేశించారు. గ్రామ పంచాయతీల వారీగా చెరువులు, కాలువలు, వాటర్ షెడ్ అభివృద్ధి పనులు మరియు కాలువ కట్టల మెరుగుదల వంటి అన్ని నిర్మాణాల జాబితాను సిద్ధం చేయాలన్నారు. నీటిని నిల్వ చేయడానికి లేదా నీటి ప్రవాహానికి ఉపయోగపడే ప్రతి నిర్మాణాన్ని (కుంటలు, చెరువులు, కాలువలు మొదలైనవి) ఈ జాబితాలో చేర్చాలన్నారు. మొదటగా, పంచాయతీల వారీగా ఉన్న అన్ని నీటి వనరుల డేటాను సేకరించి, వాటి సర్వే నంబర్ల ఆధారంగా జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఏ పనులను ఉపాధి హామీ పథకం కింద చేపట్టవచ్చో, ఏవి రావనేది స్పష్టంగా వేరు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి నరసింహా రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, పాల్గొన్నారు.




## శ్రీదేవి భూదేవి సమేత చెన్న కేశవ స్వామి తిరుణాల్ల సందర్బంగా.

**రాష్ట్ర స్థాయి బండలాగుడు పందెపు పోటీలు.**

**ఆరు పండ్లు ఆరు పండ్ల లోపు వృషభ రాజములకు పోటీలు.**



**బేతంచెర్ల ఏప్రిల్ 7 ( నంది పత్రిక ).** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవములు బేతంచెర్ల పట్టణంలో, ఏప్రిల్ నెల 4 వ తేదీ ప్రారంభమై, ఏప్రిల్ 8 వ తేది బుధవారం తో ముగుస్తాయి. 8 వతేది బుధవారం ఉదయం 6 గంటలకు, రాష్ట్ర స్థాయి బండ లాగుడు పోటీలు నిర్వహించడం జరుగునని,ఈ బండ పందెం పోటీలలో పాల్గొను 6 పండ్లు,6 పండ్ల లోపు ఉన్న వృషభ రాజములకు మాత్రమే పాల్గొనుటకు అర్హత ఉంటుందని, బేతంచెర్ల పట్టణంలోని శేషారెడ్డి హై స్కూల్ గ్రౌండ్ నందు పోటీలు, బేతంచెర్ల రైతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించ బడును. వృషభ రాజముల యజమానులు మంగళవారం రాత్రి 7 గంటలకు, స్థానిక పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన భజన మందిరం నందు, పందెంలో పాల్గొను వృషభ రాజముల యజమానులు ఎంట్రీ ఫీజు 5 వందల రూపాయలు చెల్లించి తమ పేరును నమోదు చేసుకోవలెనని బేతంచెర్ల రైతు సంక్షేమ సంఘం వారు తెలిపారు.పుర: ప్రముఖుల, దాతల సహకారములతో, ఈ బండ లాగుడు పందెం పోటీలు నిర్వహించ బడు చున్నాయి. ఈ బండ లాగుడు పందెం పోటీలలో గెలుపొందిన వృషభ రాజములకు మొదటి బహుమతి గా 50 వేల రూపాయలు 2 వ బహుమతిగా 40 వేలు,3 వ బహుమతిగా 30 వేలు,4 వ బహుమతిగా 20 వేలు, 5 వ బహుమతిగా10 వేలు,6 వ బహుమతిగా 5వేల రూపాయలు ను బహుమతులుగా గెలుపొందిన వృషభ రాజముల యజమానులకు బేతంచెర్ల రైతు సంక్షేమ సంఘం కమిటి వారు అంద జేయుదురు. అలాగే బేతంచెర్ల రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో 8 వతేది బుధవారం (నేడే) ఉదయం 8 గంటలకు స్థానిక శేషారెడ్డి హై స్కూల్ ఆవరణలో కర్నూలు, నంద్యాల జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమై జరుగును. ఈ పోటీలలో గెలుపొందిన కబడ్డీ జట్టుకు మొదటి బహుమతి 20 వేల రూపాయలు, రెండవ బహుమతి 15 వేలు, మూడవ బహుమతి 10 వేలు, నాల్గవ బహుమతి 8 వేల రూపాయలను, అలాగే బెస్ట్ క్యాచర్ కు ఒక వెయ్యి రూపాయలు, బెస్ట్ రైడర్ కు ఒక వెయ్యి రూపాయలును, దాతల సహకారంతో విజేతలకు, నిర్వాహకులు అంద జెయుదురు.ఈ కార్యక్రమం నకు మజ్జిగ, మినరల్ వాటర్ ను కూడా దాతల సహకారంతో పంపిణీ చేయడం జరుగును.

## పసురపాడు సచివాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**మద్యం సేవించి విధులకు హాజరు పంచాయతీ సెక్రటరీ సస్పెన్షన్**

**ఆన్లైన్ హాజరు లోపంఢ సిబ్బందికి షోకాజ్ నోటీసులు**

**"స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డ్" కార్యక్రమ డిప్యూటీ ఎంపీడీఓ పై చార్జెస్ ప్రేమ్**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల/గోస్పాడు, ఏప్రిల్ 07(నంది పత్రిక):-** జిల్లాలో ప్రభుత్వ సేవల అందజేతను మెరుగుపరచడం, కార్యాలయాల్లో క్రమశిక్షణను బలోపేతం చేయడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం గోస్పాడు మండలం పసురపాడు గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు వంటి అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. సేవల నాణ్యతపై అధికారులకు తగిన సూచనలు చేస్తూ ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలని ఆదేశించారు. తనిఖీ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ విజయ భాస్కర్ రెడ్డి మద్యం సేవించిన స్థితిలో విధులకు హాజరైనట్లు కలెక్టర్ గమనించారు. వెంటనే పోలీసుల సహాయంతో బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, 100 మిల్లీలీటర్లకు 65 మిల్లీగ్రాముల ఆల్కహాల్ స్థాయి నమోదైనట్లు తేలింది. ఈ నేపథ్యంలో క్రమశిక్షణా ఉల్లంఘనగా పరిగణించి సంబంధిత సెక్రటరీపై తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. అదే విధంగా, సచివాలయంలో ఆన్లైన్ హాజరు నమోదు చేయని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే "స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డ్" కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ ఎంపీడీవోపై చార్జీలు ఫ్రేమ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, పారదర్శకత తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## " ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా మెడికల్ క్యాంప్






**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ మరియు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై. మహేశ్వర్ రెడ్డి ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా సదన్, కర్నూలు నందు ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి హాజరయ్యారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ మరియు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.అలాగే కోర్టులో పని చేసే న్యాయమూర్తులు మరియు న్యాయవాదులు, కోర్ట్ సిబ్బంది ఉద్యోగరీత్యా అనేక ఒత్తిడిలకు లోను అవుతారని వారు ఈ వైద్య శిబిరాన్ని ఉపయోగించుకొని వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.అనంతరం కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ శాస్త్రీయ ఆధారాలు విశ్వసించాలని సైన్స్ కు అండగా నిలవాలని పిలుపునిస్తూ 7 ఏప్రిల్ 2026న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడు తుందని తెలిపారు. ఈ ఏడాది "ఆరోగ్యం కోసం ఐక్యంగా -సైన్స్ కు అండగా" అనే థీమ్ తో ప్రచారాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్వహిస్తుందని తెలిపారు. అనంతరం కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్స్ డాక్టర్ ముసాహిద్ చౌదరి మరియు డాక్టర్ కె శ్రీ సాత్విక మరియు వారి సిబ్బంది, మెడికవర్ హాస్పిటల్ నుండి వచ్చిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్స్ సరయు రెడ్డి, ఈ యన్ టి డాక్టర్ శశికిరణ్, ఆర్తో డాక్టర్ మంజునాథ్, చెస్ట్ స్పెషలిస్ట్ డాక్టర్ యస్.లక్ష్మి, ఏరియా జనరల్ మేనేజర్ ఖాదర్ బాషా, క్యాంప్ ఇన్చార్జి రంగారెడ్డి మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో 400 కి పైగా సిబ్బందికి ఉచిత వైద్యన్ని అందించారు. ఈ సదస్సులో షుగరు మరియు బిపి,డెంటల్ పరీక్షలు, గుండెకు సంబంధించిన ఈసీజీ, టు డి ఈకో టెస్టులు,సంపూర్ణ రక్త పరీక్షలు మొదలగునవి ఉచితంగా నిర్వహించారు.

## సమతుల ఆహారము ఆరోగ్యకరమైన జీవితము




**బద్వేల్, ఏప్రిల్ 7 (నంది పత్రిక ):**బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తొట్టిగారి పల్లె నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ర్యాలీ సమావేశాలు జరపడమైనది.ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఏప్రిల్ నెల ఏడో తారీఖున ప్రపంచ ఆరోగ్య దినోత్సవం జరుగును దీని పురస్కరించుకొని ఆరోగ్యానికి ప్రాధాన్యత ప్రాముఖ్యత అనే అంశంపై ప్రపంచవ్యాప్తంగా ఆకర్షించేటట్లు అందరికీ ఆరోగ్యం గా కలిగి ఉండి ప్రశాంతమైన సంపన్నమైన స్థిరమైన వాతావరణంలో సంతోషకరంగా జీవించ జీవితాలను గడపాలని, ఆరోగ్యకరమైన జీవితానికి ప్రజా హక్కు, ప్రాథమిక మానవ హక్కు ప్రత్యేకమైనప్పుడు ఆర్థిక భారం లేకుండా ఆరోగ్య సంరక్షణ సమాతుల్య ఆహారము పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సిబ్బంది ప్రజల్లో తీసుకొని పోయి ఆరోగ్యంపై అవగాహన కల్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని పేర్కొనడమైనది అనంతరము సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో ర్యాలీ నిర్వహిం ఆశ దినోత్సవం సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ కార్యక్రమం నందు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్ బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మజీ వారు మాట్లాడుతూ సీజన్లో వచ్చు వ్యాధులైన కీటక జననీ వ్యాధులపై వేసవి కాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు సూచనలు సలహాలు సిబ్బందికి మరియు ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొనడమైనది అనంతరము ఐ.ఇ.సి మెటీరియల్ ఎండ తీవ్రత తీసుకొనవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్ ఫామ్లెట్స్ విలేజి హెల్త్ క్లినిక్ డిస్ప్లే చేయవలెనని ప్రజల్లో వడదెబ్బను గురించి పూర్తిగా అవగాహన కల్పించవలసినని తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్ మాట్లాడుతూ లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపన్లో మరియు పాఠశాల యందు లెప్రసికి సంబంధించిన సర్వే జరిపి కేసులు గుర్తించవలసినని ఆవశ్యకత ఎంత ఉన్నదని పేర్కొనడమైనది.ఈ కార్యక్రమం నందు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్ వి.జనార్దన్ రావు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం అయినది.

# గర్భవతులు బాలింతలు చంటి బిడ్డలను ఎండవేడిమి వాతావరణ పరిస్థితుల నుండి జాగ్రత్తగా చూసుకోవాలి




**కర్నూలు నంది పత్రిక....** అడిషనల్ డీఎంఈలు, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పిటల్ సూపర్డెంట్ లు డాక్టర్ కే చిట్టి నరసమ్మ, డాక్టర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం కర్నూలు మెడికల్ కాలేజీ యందు కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూలు మెడికల్ కాలేజీలో గత వారం రోజులుగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఆర్ట్ కాంపిటీషన్, క్విజ్, ఎలక్యూషన్ పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొని పోటీల్లో విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనకు ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలంలో చంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తగినంత నీరు త్రాగడం, సూర్యరశ్మి నుంచి రక్షణ తీసుకోవడం, శుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని వివరించారు. అదేవిధంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు కాలేజీ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని ఆరోగ్య సందేశాలను ప్రజలకు చేరవేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత ఆరోగ్యానికి పునాది", "నిరోధమే ఉత్తమ చికిత్స" వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించబడింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మరియు కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సిందియా శుభప్రద, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం అధికారి డాక్టర్ అరుణ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పుష్పలత డాక్టర్ ప్రవీణ డాక్టర్ వైష్ణవి డిసి హెచ్ఎస్ డా. స్వర్ణకుమారి, లెక్చరర్ సురేష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లు పీజీలు యూజీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బండి నర్వలో నందీశ్వర స్వామి క్షేత్రాన్ని దర్శించిన గోవింద రామానుజాచార్య స్వామీజీ

### దేవాలయ నిర్మాణం, వాస్తు సూచనలపై మార్గనిర్దేశం

### కమిటీ సభ్యులకు అభినందనలు



**పోరుమామిళ్ల, ఏప్రిల్ 7 (నంది పత్రిక ):**పోరుమామిళ్ల సమీపంలోని బండి నర్వలో ఉన్న శ్రీ నందీశ్వర స్వామి మహాక్షేత్రాన్ని విశ్వహిందూ మహాసంఘభారత్‌కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు డాక్టర్ శ్రీ గోవింద రామానుజాచార్య స్వామీజీ దర్శించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శిష్యుడిగా ప్రసిద్ధి పొందిన స్వామీజీ ఆలయాన్ని సందర్శించడం స్థానికంగా విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమం బెల్లంకొండ ఫణీరావు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. బండి నర్వ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామీజీకి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి, అక్కడి శిల్పకళా నిర్మాణం, అభివృద్ధి పనులను ప్రశంసించారు. దేవాలయ నిర్మాణంలో వాస్తు దోషాల నివారణ, అభివృద్ధి దిశలో అనుసరించాల్సిన సూత్రాలపై స్వామీజీ సభ్యులకు కీలక సూచనలు అందించారు. ఆలయ ప్రదేశం అత్యంత ప్రశాంతంగా ఉండి, పార్వతీ పరమేశ్వరుల దివ్యశక్తి నిండి ఉందని అభిప్రాయపడ్డారు. కమిటీ సభ్యులు నిబద్ధతతో, అనుశాసనంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని స్వామీజీ హామీ ఇవ్వగా, ఆయన దర్శనం పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్వామీజీకి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీరం రామకృష్ణారెడ్డి, గుండెబోయిన శ్రీనివాసులు, పెద్దిరెడ్డి రమణారెడ్డి, పుల్లయ్య, ప్రముఖ కవి బొల్లు రామ్మోహన్, వాకా చంద్రశేఖర్, వెంకట్రాంరెడ్డి, కొండా సుమంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లపై సమగ్ర అధ్యయనం డెడికేటెడ్ కమిషన్‌కు వినతులు ఆహ్వానం.

### జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ.వి.సూరిబాబు



**భీమవరంబ్యూరో చీఫ్ ఏప్రిల్ 7,నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్థానిక సంస్థలలో బీసీ (వెనుకబడిన తరగతులు) రిజర్వేషన్లపై సమగ్ర అధ్యయనం నిర్వహించుటకు, పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన డెడికెటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎ.వి. సూరిబాబు వెల్లడించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన "ట్రిపుల్ టెస్ట్" మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులపై అనుభవాధారిత అధ్యయనం నిర్వహించి, స్థానిక సంస్థలలో రిజర్వేషన్ శాతం నిర్ణయించబడనుంది. ఈ నేపథ్యంలో, సంబంధిత అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాలు, సూచనలు మరియు ఆధారాలతో కూడిన మెమోరాండాలను ఏప్రిల్ 30, 2026 లోపు సమర్పించాలని కోరారు. వినతిపత్రాలు స్పష్టమైన వాస్తవాలు మరియు ధృవీకరించిన ఆధారాలతో సమర్పించబడాలి. నిర్దిష్ట గడువులోగా, నిర్దేశిత విధానంలో అందని వినతులు పరిగణనలోకి తీసుకోబడవని స్పష్టం చేశారు. వినతిపత్రాలను రిజిస్టర్ పోస్టు ద్వారా విజయవాడ, మొఘల్రాజపురంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయంలోని డెడికేటెడ్ కమిషన్ కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. ఇమెయిల్ ద్వారా అయితే ఖజాఎషనవనఅఖ్వనఏశీఎఎఆంఆశీఅ2026ఏస్త్రఖఆశ్రీ. ఏశీఎ వెబ్ సైట్ నందు, అవసరమైతే, ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకుని కార్యాలయంలో వ్యక్తిగతంగా సమర్పించవచ్చు తెలిపారు.

## ట్రైనీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లకు కల్లు దుకాణాల లైసెన్సుల మంజూరు మరియు కల్లు పరిపాలనా విధానాలు గురించి శిక్షణ.



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు డి.పి.ఈ.ఓ. మచ్చా సుధీర్ బాబు కర్నూలు జిల్లాకు కేటాయించబడ్డ ట్రెయినీ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ లకు మద్దికేర మండలంలోని సుబ్బరాయన పల్లె ఈత వనం నందు కల్లు పరిపాలన విధానాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా కళ్ళు దుకాణాల లైసెన్సులలోని రకాలు, లైసెన్సుదారులకు ఈత వనంలోని చెట్ల కేటాయింపు, వాటి నుండి కల్లు సేకరించి విధానము, తీసుకోవలసిన జాగ్రత్తలు, ఈత వనం సంరక్షణకు తీసుకోవలసిన చర్యలు, కొత్త లైసెన్సులు జారీ చేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కళ్ళు దుకాణాల లైసెన్స్ రెన్యువల్ విధానము, కల్తీ కల్లును అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలు, కల్తీ కల్లు గుర్తించు విధానము మొదలగు వాటి గురించి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శిక్షణ అభ్యర్థులకు ఈత చెట్లు గీయు విధానం గూర్చి కల్లు దుకాణాల లైసెన్సుదారుల చేత ఆచరణాత్మకంగా చూపించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, సీఐలు చంద్రహాస్ రాజేంద్రప్రసాద్ మరియు స్వర్ణలత సబ్ ఇన్స్పెక్టర్లు రెహనా మరియు రాజేష్ లు మరియు జిల్లాకు కేటాయించబడ్డ ఏడు మంది శిక్షణ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.



# అనాథ బాలలను అక్కున చేర్చుకుని నూతన జీవితాన్ని అందించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు, బ్యూరో చీఫ్ ఏప్రిల్, 7 నంది పత్రిక** కన్నతల్లి చనిపోయి అనాథలైన ముగ్గురు పిల్లలను గాలికి వదిలేసి ఎటో వెళ్లిపోయిన తండ్రి, ఈ కారణంగా అనాథలైన ముగ్గురు చిన్నారులను అక్కున చేర్చుకుని వారికి నూతన జీవితాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ అందించారు. ఏలూరు జిల్లా కుక్కునూరు చెందిన ముగ్గురు చిన్నారులు ఏడు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు, నాలుగు సంవత్సరాలు వయసు కలిగిన బాలికల తల్లి ఇటీవల మరణించింది. తండ్రి పిల్లలను వదిలేసి ఏటో వెళ్లిపోయారు. తల్లిదండ్రులు లేక బాల్యాన్ని భారంగా దీనస్థితిలో ఉన్న వారి పరిస్థితిని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సదరు పిల్లల పరిస్థితిని పరిశీలించి తీసుకురావలసిందిగా ఐసిడిఎస్ పీడీ శారద మరియు జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్య చక్రవేణి ని ఆదేశించారు. కలెక్టరేట్ లో సదరు బాలికలతో కలెక్టర్ కొంతసేపు మాట్లాడి వారి వివరాలు, పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి కొత్త బట్టలు, చెప్పులు, బిస్కెట్లు, డ్రాయింగ్ పుస్తకాలు, కలర్ పెన్సిల్ లు నోట్ బుక్స్ ఇచ్చి, తదుపరి చర్యల తీసుకోవలసిందిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి డాక్టర్ సూర్య చక్రవేణికి కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఆదరణ కరువై, సంరక్షణ అవసరమైన పిల్లలకు సంరక్షించేందుకు బాలల సంక్షేమ సమితి ఏలూరు సిబ్బంది దెందులూరు బాలసదనం నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు సదరు బాలికలను జాయిన్ చేసి, వారికి భోజన, వసతి సదుపాయాలతో పాటు విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా బాలికలు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఐసిడిఎస్ పీడీ పి శారద, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, డిసిపియు సిబ్బంది రాజకుమార్, రాజు, రాజేష్, కుక్కునూరు సిడిపిఓ అనంత లక్ష్మీ, సూపర్వైజర్ రుక్మిణి, పిల్లలు కి మేనత్త వరుస అయిన కుమారి వారి కుమారుడు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో ఎన్ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### - మత్స్యరంగానికి నూతన దిశ, మత్స్యకారులకు విస్తృత ప్రయోజనాలు

### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7నంది పత్రిక** అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు (ఏన్ ఫ్ డి బి ) ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయబట్టే ఎన్ఎఫ్‌డీబీ ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ప్రముఖ ఆక్వాకల్చర్ రాష్ట్రంగా ఉండటంతో అమరావతిలో పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన భూమి, ప్రాథమిక మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లేఖ ద్వారా తెలియజేశారని మంత్రి వెల్లడించారు. దేశంలో ఆక్వాకల్చర్ రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక ముందడుగు అని, రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారనుందని తెలిపారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, ఫీడ్ మేనేజ్‌మెంట్, వ్యాధి నియంత్రణపై శిక్షణలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం వేగవంతంగా చేరేలా సహకరిస్తుంది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, ఎగుమతుల రంగాల్లో సాంకేతిక మద్దతు లభించడం ద్వారా మత్స్య ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది. మార్కెటింగ్ అవకాశాలు విస్తరించడంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు కొత్త ఉపాధి మార్గాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.



## కందుల కొనుగోలు గడువు మే 4 వరకు పొడిగింపు

### - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

**అమరావతి, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7:నంది పత్రిక** రాష్ట్రంలో కందుల కొనుగోలు గడువు మే 4 వరకు పొడిగించడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి కందులు (రెడ్ గ్రామ్/తూర్) కొనుగోలు గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించడం రైతులకు ఎంతో ఊరటనిచ్చే నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలో ధర మద్దతు పథకం (ఘూూ) కింద కొనుగోలు కొనసాగుతుందని మంత్రి తెలిపారు. కొనుగోలు గడువును పొడిగించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తిని పరిశీలించిన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ, మే 4 వరకు పొడిగింపునకు ఆమోదం తెలిపిందన్నారు. రైతులు తమ పంటను నష్టపోకుండా విక్రయించుకునేలా చూడటం కూటమి ప్రభుత్వ బాధ్యత. రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర అందేలా ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారు అని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ప్రభుత్వం వెంటనే స్పందిస్తోంది. పంటల కొనుగోలు, గిట్టుబాటు ధర, మార్కెటింగ్ వంటి అన్ని అంశాల్లో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు కొనసాగిస్తాము అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# 'మావిగన్' నుంచి డైవర్షన్ కోసమే ఏబీఎన్ రాధాకృష్ణ ఈ వ్యాఖ్యలు చేశారు: జగన్

ఏబీఎన్-ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నాయకుల భార్యలను ఉద్దేశించి రాధాకృష్ణ అత్యంత అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించారని, ఇది మహిళలను ఉద్దేశపూర్వకంగా అవమానించడమేనని జగన్ తీవ్రంగా ఖండించారు. ఈ వ్యాఖ్యలు కేవలం విమర్శ కాదని, మహిళల ఆత్మగౌరవంపై చేసిన దాడిగా భావించాలని ఆయన అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేశారు.

**జగన్ ట్వీట్ ఇదే...!** "రేపు వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీ భార్యలను మీ భార్యలు కాదని చెబితే, మీరు దాన్ని నమ్మి, మీ సొంత భార్యలను అక్కచెల్లెళ్లుగా భావించి మరీ పెళ్లి సంబంధాలు చూసే స్థాయికి దిగజారిపోతారు. అంతగా వెన్నెముకలేని నాయకులు వైసీపీలో ఉన్నారు!" అంటూ వేమూరి రాధాకృష్ణ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఛానల్ లో వ్యాఖ్యానించారు. మహిళలను ఉద్దేశించి ఇలాంటి అసహ్యకరమైన, దిగజారిన భాషను ఉపయోగించడం, వారిని రాజకీయ చర్చల్లోకి లాగడం విమర్శ కానే కాదు. ఆ వ్యాఖ్యలు మహిళలను అవమాన పరచడమే కాకుండా, వారిని కించపరిచేలా చేసిన దాడిగానే భావించాలి. ఎలాంటి వివక్ష పూరిత జర్నలిజం చేస్తున్నారన్నదానిపై ఈ వ్యాఖ్యలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవి మహిళలను అవమానించడానికే కాదు, ప్రజల్లో 'మావిగన్ (పీూఎ×+ఖచీ)' ప్రతిపాదనపై జరుగుతున్న చర్చను దారి మళ్లించడానికి ఉద్దేశపూర్వకంగా చేసిన ప్రయత్నం. 'మావిగన్ (పీూఎ×+ఖచీ)' ప్రతిపాదనను రాజకీయంగా ఎదుర్కోలేక, చంద్రబాబు, ఆయనకు అనుకూలంగా ఉన్న మీడియా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోంది. దీంట్లో భాగంగా తప్పుడు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు కూడా దిగారు. మేము శాంతియుతంగా నిరసనలు చేపట్టి, రాధాకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాం.

ఇంత తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ, మా నాయకులు, కార్యకర్తలు ఎక్కడా హింసకు పాల్పడకుండా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ అత్యంత సంయమనంతో వ్యవహరించారు. ఈ జుగుప్సాకర వ్యాఖ్యలను ఖండించకుండా, చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలకు మద్దతు ఇవ్వడం, మహిళల పట్ల వారికి ఉన్న అవమానకర ధోరణిని, ద్వేషభావాన్ని చూపిస్తోంది. రాధాకృష్ణపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బాధ్యతారహిత, విషపూరిత వ్యాఖ్యలను సమర్థించిన నాయకుల వైఖరిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం" అంటూ జగన్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# ఆర్&ఆర్ పరిహార పంపిణీలో జాప్యం జరగకూడదు..!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప, బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7 :నంది పత్రిక** జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్&ఆర్ ప్రక్రియలో భాగంగా పరిహార పంపిణీ లేదా పునరావాసం పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా.. చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో.. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ఆర్&ఆర్ పెండింగ్ పనులపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావన లతో కలిసి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి డిప్యూటీ కలెక్టర్లు ఆయా ప్రాజెక్టుల పరిధిలో విస్తరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా.. భూ సేకరణ, ఆర్ & ఆర్ కోసం.. బడ్జెట్ కేటాయింపు, సంబందిత అవసరాల నిమిత్తం ప్రణాళికలు చేసుకొని కేటాయింపుల వివరాలను కూడా పొందుపరుస్తూ నివేదికలు అందజేయాలన్నారు. అలాగే భూసేకరణ ప్రక్రియలో భాగంగా అన్ని రకాల రెవెన్యూ, పర్యావరణ అనుమతులతో పాటు.. కోర్టు కేసు వ్యవహారాలను అధిగమించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని అన్ని రకాల సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో 1.30 లక్షల ఎకరాలకు పైగా భూసేకరణ చేయడం జరిగిందన్నారు. సంబందిత ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణ విషయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ నేపథ్యంలో భూ రికార్డులను పరిశీలించి ఎక్కడా కూడా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్ అండ్ ఆర్ కు సంబంధించి ఇప్పటికే అవార్డు పాస్ అయి.. పేమెంట్స్ పెండింగ్ ఉన్న గ్రామాలు, పరిహారం లభిదారుల వివరాల జాబితాను తయారు చేయాలన్నారు. ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలాధార కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తూ.. అన్ని సాగునీటి ప్రాజెక్టుల్లో.. జలాధార పనితీరు సత్ఫలిఫలితాలను ఇచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో.. కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు మురళి, చంద్రమోహన్, చిన్నయ్య, శిరీష, టిజిపి–2 ఎస్డీసి నాగజ్యోతి, జిఎన్ఎస్ఎస్, ఇరిగేషన్, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. లు చిన్నకొండారెడ్డి, అబూస్ సమీ, మద్దన్న, ఏడుకొండలు, ఆయా ప్రాజెక్టుల పరిధిలోని తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.




# తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం ..





## వ్యాపారవేత్తలు, యువత ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7నంది పత్రిక** జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీపై మంగళవారం తాడేపల్లిగూడెం నిట్ కాలేజీ ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు, భూస్వాములు, రైతులు, ప్రస్తుత పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈ రంగంలో ఆసక్తి ఉన్న వారితో ముఖాముఖి చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంఎస్ఎంఈ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ ముఖ్యాంశాలను అధికారులు వివరించారు. ప్రైవేట్ భూముల్లో ఇండస్ట్రియల్ పార్కుల స్థాపనకు ప్రోత్సాహకాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆర్థిక సహాయం, విద్యుత్, నీరు, రహదారి వంటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ మద్దతు, చిన్న మరియు సూక్ష్మ పరిశ్రమలకు ప్లాట్ల కేటాయింపు, ఉపాధి అవకాశాల సృష్టి, సబ్సిడీలు, అనుమతుల సులభీకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి అంశాలను వివరించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం ప్రాంతం చాలా సంవత్సరాలుగా వ్యాపార చైతన్యానికి కేంద్రంగా ఉందన్నారు. ఉల్లి, పండ్ల వ్యాపారం వంటి రంగాల్లో ఈ ప్రాంతం రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ స్థానంలో ఉందని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఇతర రాష్ట్రాలు మరియు విదేశాల నుంచి కూడా వ్యాపార కార్యకలాపాలు ఇక్కడ జరుగుతున్నాయని వివరించారు. ప్రస్తుతం పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అధికారులు విస్తృతంగా కృషి చేస్తున్నారని, పెద్ద స్థాయి పెట్టుబడులు రాష్ట్రానికి ఆకర్షించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నం ప్రాంతంలో బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుగా మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. యువతకు అవకాశాలు కల్పించేందుకు స్థానిక శాసనసభ్యులు కృషి చేస్తున్నారన్నారు. అదేవిధంగా, స్థానికంగా క్రీడా మరియు విద్యా వసతుల అభివృద్ధి కోసం స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం, జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధి వంటి కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అభినందించారు. జిల్లాలో భూమి ధరలు అధికంగా ఉండటం పరిశ్రమల స్థాపనకు ఒక సవాలుగా ఉన్నప్పటికీ, పరిశ్రమలు పెరిగితే ఈ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. హార్టికల్చర్, ఫ్లవర్ రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపారవేత్తలు తమ అనుభవాన్ని యువతతో పంచుకోవాలన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తాడేపల్లిగూడెంలో ఉన్న వ్యాపారవేత్తలు, యువత, పరిశ్రమల ప్రతినిధులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ సమావేశం లక్ష్యం అన్నారు. కొత్త పరిశ్రమలు స్థాపించడానికి ముందు మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి నాణ్యత, డిమాండ్ వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వ్యాపారవేత్తలు తమ అనుభవాన్ని తదుపరి తరం యువతకు పంచి, వారిని ప్రోత్సహించాలని కోరారు. పరిశ్రమల స్థాపనకు భూమి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తక్కువ ధరలకు భూమిని అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం కల్పిస్తాం అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గాన్ని మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు ముందుకు సాగుతున్నారన్నారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, మౌలిక వసతులపై స్వయంగా నేనే ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు ప్రకటించారు. స్థానిక ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం, వ్యాపారవేత్తలు మరియు యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వ్యాపారవేత్తలు సంపాదించిన నిధులను తిరిగి పెట్టుబడిగా మార్చి కొత్త పరిశ్రమలు స్థాపించాలని పిలుపునిచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్థానికంగా పరిశ్రమలను ప్రోత్సహించి, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాలన్నారు. తాడేపల్లిగూడెంలో పరిశ్రమల స్థాపనకు ఉన్న అవకాశాలను విపులంగా వివరించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం ఇంచార్జ్ ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఏపీఐఐసి జెడ్.ఎం అబ్దుల్ రహీం, డి ఆర్ డి ఏ పి.డి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, స్థానిక పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వేత్తలు, రైతులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ర్యాలీ



**కర్నూలు నంది పత్రిక....** ఆరోగ్యం కోసం విజ్ఞానంతో కలిసి నడుస్తాం : అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ హెల్త్ సెంటర్లలో సదస్సులు, ర్యాలీలు నిర్వహించినట్టు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వై. కామేశ్వర్ ప్రసాద్ తెలిపారు. ఈరోజు ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నందు అధికారులు, సిబ్బంది, ఆశ అంగన్వాడి కార్యకర్తలు, నర్సింగ్ విద్యార్థులు సమావేశమై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ యోగా, శారీరక శ్రమ, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత, సరైన పోషకాహారము మొదలగు వాటి వలన సమాజంలో అనారోగ్యాన్ని నివారించి సంపూర్ణ శారీరక, మానసిక, సామాజిక ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ జిల్లా కార్యాలయం నుంచి జనరల్ హాస్పిటల్ వరకు వెళ్లి తిరిగి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డా. ఉమా , స్కూల్ హెల్త్ ఆఫీసర్ డా. మహేశ్వర్ ప్రసాద్ , జిల్లా సర్వేలెన్స్ ఆఫీసర్ డా. విశ్వేశ్వర్ రెడ్డి , డెమో ప్రకాష్ రాజు , జిల్లా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బాబా ఫక్రుద్దీన్ , డిప్యూటీ డెమో షఫీ ఉన్నిసా , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి , హెల్త్ సూపర్వైజర్ శివకుమార్ , డీసీఎం ప్రసాద్ , ట్రైనింగ్ సెంటర్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు... విజయ్ నామినేషన్లకు రెండు చోట్లా తొలగిన అడ్డంకులు

నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తుండడం తెలిసిందే. ఆయన దాఖలు చేసిన నామినేషన్ పత్రాల్లో కొన్ని తప్పులు దొర్లడంతో అధికారులు వాటిని హోల్డ్ లో ఉంచారు. తాజాగా, విజయ్ సవరించిన అఫిడవిట్లను సమర్పించడంతో పెరంబూర్, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాల్లో ఆయన నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆమోదించారు. విజయ్ మార్చి 30న చెన్నైలోని పెరంబూర్, ఏప్రిల్ 2న తిరుచ్చి తూర్పు నియోజకవర్గాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ఈ రెండు అఫిడవిట్లలోని వివరాల్లో తేడాలు ఉండటం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. తిరుచ్చి అఫిడవిట్‌లో తనపై రెండు క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొన్న విజయ్, పెరంబూర్ అఫిడవిట్‌లో మాత్రం ఎలాంటి కేసులు లేవని తెలిపారు. అలాగే, వయసు విషయంలోనూ పెరంబూర్‌లో 52 ఏళ్లుగా, తిరుచ్చిలో 51 ఏళ్లుగా ప్రకటించారు. ఈ తప్పులపై సోషల్ మీడియాలో విస్తృత చర్చ జరగడంతో విజయ్ బృందం వెంటనే స్పందించింది. ఏప్రిల్ 4న పెరంబూర్ నియోజకవర్గానికి సంబంధించిన అఫిడవిట్‌ను సవరించి, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మళ్లీ సమర్పించింది. ఇందులో తన వయసును 51 ఏళ్లుగా సరిదిద్దడంతో పాటు, రెండు క్రిమినల్ కేసుల వివరాలను కూడా పొందుపరిచారు. కొళత్తూరులో నిరసన సందర్భంగా ఒక కేసు, గతేడాది మధురైలో జరిగిన ఓ కార్యక్రమంలో ఘర్షణకు సంబంధించి మరో కేసు నమోదైనట్లు వెల్లడించారు. గడువులోగా తప్పులను సరిదిద్దడంతో నామినేషన్లను తిరస్కరించేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేవని అధికారులు స్పష్టం చేశారు. డీఎంకే, పలువురు స్వతంత్ర అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, అధికారులు వాటిని పరిగణనలోకి తీసుకోకుండా రెండు చోట్లా విజయ్ నామినేషన్లను ఆమోదించారు.

# తాడేపల్లిగూడెంలో తొలి రబీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## రైతులు దళారులను ఆశ్రయించవద్దు మద్దతు ధరలను పొందండి



**తాడేపల్లిగూడెం: బ్యూరోచీఫ్ ఏప్రిల్ 7,నంది పత్రిక** రైతులకు పూర్తి సహకారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం అప్పారావుపేట గ్రామంలో కృషి అమృత భారత్ ఎఫ్‌పీసీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ అమ్మాలో, ఎప్పుడు చెల్లింపులు అందుతాయో తెలియని పరిస్థితులు ఉన్నాయని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు పారదర్శక విధానాలు తీసుకువచ్చి, ధాన్యం అమ్మిన 24 గంటల్లోనే చెల్లింపులు రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పౌరసరఫరాల శాఖ సమర్థంగా పనిచేస్తోందని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వం రవాణా ఖర్చులకు కూడా సహాయం చేస్తోందని, ఇప్పటికే నియోజకవర్గానికి సుమారు రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ద్వారా ధాన్యం అమ్మడం వల్ల క్వింటాల్‌కు రూ.100 నుంచి రూ.150 వరకు అదనపు లాభం పొందే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రబీ సీజన్‌లో 7.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. రైతుల వద్ద నుండి ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ మద్దతు ధరలు పొందాలని సూచించారు. కామన్ రకానికి క్వింటాల్‌కు రూ.2,369/- మరియు గ్రేడ్ 'ఏ'కు రూ.2,389/- మద్దతు ధరలు అందుతాయని వివరించారు.ధాన్యం చెల్లింపుల్లో 90 శాతం 24 గంటల్లో, 67 శాతం 48 గంటల్లో జమ అవుతున్నాయని, కొంతమంది రైతులు అవసరమైన ప్రక్రియలు పూర్తి చేయకపోవడం వల్ల ఆలస్యం జరుగుతోందని తెలిపారు. ట్రక్ షీట్లు సరిగ్గా జనరేట్ చేయడం వంటి అంశాల్లో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రవాణా చార్జీలు ఈ నెలాఖరులోపు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. రైతులు, మిల్లర్లు పరస్పరం సహకరిస్తే సమస్యలు సులభంగా పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, బీజేపీయ సమన్వయకర్త ఈతకోట తాతాజీ, కృషి అమృత భారత్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కొండపల్లి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# అమరావతికి చట్టబద్ధతపై హర్షం. ఏపిఎం అంబమ్మ



**జూపాడుబంగ్లా :ఏప్రిల్: 7: (నంది పత్రిక)** ఏపీ రాజధాని అమరావతి చట్టబద్ధత కల్పించడం కోసం లోక్ సభ రాజ్యసభలో పలు పార్టీలు మద్దతు ప్రకటించడం పట్ల ఏపీఎం అంబమ్మ హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని వెలుగు సిబ్బంది పొదుపు మహిళలు 'జై అమరావతి' 'ఒకే రాష్ట్రం' 'ఒకే రాజధాని' నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం అంబమ్మ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ అవుతుందని అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతీకగా అమరావతి రాజధాని రూపుదిద్దుకుంటుందిని అన్నారు. అమరావతి నిర్మాణానికి రైతులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు నాయక్, దేవపాల్, జి నాగేశ్వరరావు, బి. నాగేశ్వరరావు, పొదుపు మహిళలు వివోఏలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం.

## కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా.

## ఆర్టిసి డ్రైవర్లకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన కార్యక్రమం.

**కర్నూలు నంది పత్రిక.....** ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా ఈగల్ సెల్ ఆధ్వర్యంలో కర్నూలు ఎపిఎస్ ఆర్టీసి జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల లో "డ్రగ్స్ వద్దు బ్రో" అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు నాలుగో పట్టణ సీఐ విక్రమ్ సింహ హాజరై మాట్లాడారు. డ్రగ్స్ వద్దు బ్రో పోస్టర్ల ను విడుదల చేశారు.డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని , సమిష్టి కృషి తో డ్రగ్స్ ను పారద్రోలుదామని ఆర్టీసి డ్రైవర్ల చే ప్రతిజ్ఞ చేయించారు.అనుమానాస్పద పార్సిల్స్ లేదా వ్యక్తులపై వెంటనే 1972కు సమాచారం అందించాలన్నారు. యువతను డ్రగ్స్ నుండి దూరంగా ఉంచేందుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కర్నూలు, అనంతపురం, సత్యసాయి, కడప జిల్లాలకు చెందిన సుమారు 134 మంది సీనియర్ డ్రైవర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా, ట్రైనింగ్ కాలేజ్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంలో భాగంగా

# నూతన పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి

**క్లస్టర్ ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం తరఫున సంపూర్ణ సహకారం అందిస్తాం**

**నూతన పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలు, బ్యాంకు రుణాల మంజూరులో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు.**



**బీమవరం బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం మరియు ఇన్వెస్టర్లతో ముఖాముఖి సమావేశం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కావాలంటే సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమలు స్థాపించేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని, వారికి అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, బ్యాంకు రుణాల మంజూరులో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫర్నిచర్, గార్మెంట్స్ రంగాలకు చెందిన తయారీదారులతో మాట్లాడిన కలెక్టర్, ఎంఎస్ఎంఈ యూనిట్లతో పాటు పలువురు కలిసి క్లస్టర్ రూపంలో ఏర్పడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వినూత్న ఆలోచనలతో ముందుకు వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహకారంతో వేగంగా అభివృద్ధి సాధించవచ్చని వివరించారు. క్లస్టర్ ఏర్పాటుకు అందుబాటులో ఉన్న పథకాలు, బ్యాంకుల ద్వారా లభించే రుణాలపై అవగాహన కల్పించారు. అనంతరం పరిశ్రమల శాఖ ప్రగతిని సమీక్షిస్తూ, ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ఇప్పటివరకు వివిధ శాఖల అనుమతుల కోసం మొత్తం 1,727 దరఖాస్తులు అందగా, వాటిలో 1,707 దరఖాస్తులు ఆమోదించబడ్డాయని తెలిపారు. మరో 18 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని చెప్పారు. ప్రధానమంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం కింద 2025-26 సంవత్సరానికి సంబంధించి 397 దరఖాస్తులను బ్యాంకులకు పంపగా, వాటిలో 186 దరఖాస్తులు ఆమోదించబడ్డాయని తెలిపారు. ఇప్పటివరకు 312 యూనిట్లు స్థాపించబడ్డాయని, బ్యాంకుల వద్ద పెండింగ్‌లో ఉన్న 134 దరఖాస్తులను త్వరితగతిన మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పారిశ్రామికవేత్తల అభ్యర్థనలను సమయానికి పరిష్కరించడం ద్వారా జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం కల్పించవచ్చని, దీనికి అన్ని శాఖల సమన్వయం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ బ్రాంచ్ మేనేజర్ అపర్ణ, కమర్షియల్ టాక్స్ అధికారి డి.సాంబశివరావు, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ స్వాతి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, చేనేత శాఖ అధికారి కె.అప్పారావు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.వి అరుణ కుమారి, ఎల్‌డిఎం ఎ.నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త

**మూడు రోజుల తరువాత ఆలస్యంగా వెలుగులోకి భార్య మీద అనుమానమే హత్యకు కారణమంటున్న స్థానికులు**





**బనగానపల్లె ఏప్రిల్ 7 నందిపత్రిక** బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని బాయిగడ్డ వీధిలో భార్యపై అనుమానం పెంచుకున్న భర్త తన భార్యను దారుణంగా హత్య చేసి పరారైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. హత్య జరిగిన మూడురోజుల తరువాత ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో చర్చానీయాంశమైంది. మృతురాలు వెంకట లక్ష్మమ్మ (60) కాగా, భర్త వెంగన్న (68) ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో పాటు లోపల నుండి దుర్వాసన వస్తుండటంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ఇంటి తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి పరిశీలించగా, రక్తపు మడుగులో వెంకట లక్ష్మమ్మ మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం ఉబ్బిపోయి ఉండటంతో సుమారు మూడు రోజుల క్రితమే హత్య జరిగి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. భార్యపై అనుమానం పెంచుకున్న వెంగన్న, బలమైన కర్రతో తలపై దారుణంగా దాడి చేయడంతో వెంకట లక్ష్మమ్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ దాడిలో ఆమె తల తీవ్రంగా దెబ్బతిని గుర్తుపట్టలేని స్థితికి చేరిందని పోలీసులు తెలిపారు. వెంగన్న గొర్రెల కాపరిగా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. వెంకట లక్ష్మమ్మ పొలాల్లో కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేది. భార్యపై అనుమానంతో వెంగన్న తరచూ గొడవలు పెట్టేవాడని స్థానికులు చెబుతున్నారు. భర్త వేధింపులు భరించలేక వెంకట లక్ష్మమ్మ కొన్నిసార్లు తన కుమారులు, కుమార్తెల వద్దకు వెళ్లి ఉండేది. అయితే, మూడు నెలల క్రితం తిరిగి నందవరం గ్రామానికి వచ్చినట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న నిందితుడు వెంగన్న కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దారుణ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

# ఆర్ఎంపి, పీఎంపీలకు ఆరోగ్య విజ్ఞాన సదస్సు





**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 07 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా కోర్టు మూడవ అంతస్తులోని హాల్ నందు నంద్యాల జిల్లా లీగల్ సెల్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లాలోని గ్రామీణ వైద్యుల సంఘం ముఖ్య నాయకులకు ఆరోగ్య విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సీనియర్ న్యాయవాది జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు అమీర్ భాష అధ్యక్షతన ఈ సదస్సులో జిల్లా లీగల్ సెల్ అథారిటీ జిల్లా అధ్యక్షుడు మరియు మూడవ అదనపు జడ్జి అమ్మన రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ ఆరు వెంకటరమణ , రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, ఆర్ఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రొక్కం నాగేశ్వరరెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హుస్సేన్ భాష, లీగల్ సెల్ సూపర్ండెంట్ రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి అమ్మన రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు పేద ప్రజలకు ఆర్ఎంపీపీలు ఎంతో విలువైన సేవలు అందిస్తున్నారని ప్రస్తుత పరిస్థితులలో అన్ని విషయాలలో వివిధ పరిధులు ఏర్పడినందున తమ పరిధి మేరకే ప్రాథమిక వైద్యం అందజేయాలని అలాగే ఆరోగ్యం పైన పర్యావరణం పైన భవిష్యత్తు తరాలకు విలువైన భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరి ఆరోగ్య శ్రేయస్సుకు కృషి చేయాల్సిన బాధ్యత ఆర్ఎంపీల పైన ఉన్నదని తమ పరిధి కాని విషయాన్ని జాగ్రత్తగా చూసుకొని సంబంధిత వైద్యులకు, ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ లాంటి అంశాలపై రెడ్ క్రాస్ లాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా శిక్షణ పొంది నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రజా శ్రేయస్సులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ మాట్లాడుతూ ఓవర్ డోసులు యాంటీబయోటికలు ఎక్కువ మోతాదులో ఇవ్వకుండా వారి యొక్క శరీర రేసిస్టెన్స్ కోల్పోకుండా పరిధి మేరకు ప్రాథమిక వైద్యము అందజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందజేస్తున్న గ్రామీణ వైద్యులకు తమ సహకారము తప్పక ఉంటుందన్నారు. అలాగే ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అందించే మీకు జిల్లా జడ్జి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా మంచి పరిణామం అని అన్నారు. రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరిపరుల మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు రెడ్ క్రాస్ జనవిజ్ఞాన వేదిక లాంటి స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తూ ప్రజా ప్రభుత్వ ప్రైవేటు సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు తమ వంతుగా సేవలందిస్తున్నారు అని అన్నారు జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ప్రతినెల చేయదగిన చేయకూడని వైద్య విధానాల పైన గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తమ పరిధి మీదకే ప్రాథమిక వైద్యం అందిస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు జిల్లా కోశాధికారి నాగ సురేంద్ర పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కోర్టు ఆవరణంలో మొక్కలు జిల్లా జడ్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాటారు.




# ఘనంగా మన ఊరు మన జెండా

**బనగానపల్లెలో బీజేపీ జెండా ఆవిష్కరణ**



**బనగానపల్లె, ఏప్రిల్ 7 నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన జెండా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్. మాధవ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ 47వ స్థాపన దినోత్సవాన్ని పురస్కరించుకుని నంద్యాల జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు సూచనల మేరకు, మన ఊరు మన జెండా కో-ఇన్‌చార్జి బచ్చు శరత్ చంద్ర కుమార్ మార్గదర్శకత్వంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాదులు జగన్నాథం రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. బనగానపల్లె అర్బన్ మండల అధ్యక్షులు యాదగిరి, హరికృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం, కరెంట్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్ సమీపం, అవుకు మెట్ట సర్కిల్ ప్రాంతాల్లో బీజేపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ "మన ఊరు మన జెండా" కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి దేశభక్తి భావాన్ని చేరవేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లో విస్తరించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల చివరి వ్యక్తి వరకు చేరేలా చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంత్యోదయ సిద్ధాంతంతో ప్రతి పేద కుటుంబానికి అభివృద్ధి చేర్చడమే పార్టీ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుమార్, రామకృష్ణపురం శ్రీకాంత్, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణుడు, ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# కరిమద్దెలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**గడివేముల. ఏప్రిల్ 07 . (నంది పత్రిక ):**గడివేముల మండలం, కరిమద్దెల గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు కె. సిద్ధారెడ్డిచే శ్రీమద్రామాయణంపై ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, శుక్రవారం వరకు ఉపన్యాసాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించనున్నామని, శనివారం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మాణమైన శ్రీ మాతా మారెమ్మ దేవస్థానం నందు భజన కార్యక్రమాలతో ఈ కార్యక్రమాలు ముగియనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ.నారాయణరెడ్డి, ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె. శివారెడ్డి, బి. రామకృష్ణారెడ్డి, కె. వెంకట రామిరెడ్డి, యం. అయ్యన్న, కె. నారాయణ, ఎస్. శేఖర్ రెడ్డి, జి వెంకట రెడ్డి, కె. తులసిరెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.



# ఈట్ స్ట్రీట్ లక్కీ డిప్ కచ్చాపి ఆడిటోరియం నందు నిర్వహణ.

**కమిషనర్ ఎన్.మౌర్య.**



**తిరుపతి బ్యూరో చీఫ్ ఏప్రిల్ 8 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న ఈట్ స్ట్రీట్ లక్కీ డిప్ బుధవారం కచ్చపి ఆడిటోరియం నందు నిర్వహించనున్నామని కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వ నిధులతో తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా 14 షాపులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ దుకాణాల నిర్వహణ కొరకు ఐదు రోజుల పాటు ధరఖాస్థులు ఆహ్వానించామని తెలిపారు. మంగళవారం సాయంత్రానికి దరఖాస్తుల స్వీకరణ ముగిసింది. నగరపాలక సంస్థ కార్యాలయం నందు లక్కీ డిప్ నిర్వహించాలని ముందుగా నిర్ణయించినా దరఖాస్తుదారులు ఎక్కువ కావడం వలన కచ్చపి ఆడిటోరియంకు మార్చామని తెలిపారు. బుధవారం 11 గంటల నుండి కచ్చపి ఆడిటోరియం నందు లక్కీడిప్ నిర్వహిస్తామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారు హాజరై నగరపాలక సంస్థ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కమిషనర్ తెలిపారు.

# కరిమద్దెలలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**నంది పత్రిక గడివేముల** గడివేముల మండలం, కరిమద్దెల గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు కె. సిద్ధారెడ్డిచే శ్రీమద్రామాయణంపై ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, శుక్రవారం వరకు ఉపన్యాసాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించనున్నామని, శనివారం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మాణమైన శ్రీ మాతా మారెమ్మ దేవస్థానం నందు భజన కార్యక్రమాలతో ఈ కార్యక్రమాలు ముగియనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ.నారాయణరెడ్డి, ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె. శివారెడ్డి, బి. రామకృష్ణారెడ్డి, కె. వెంకట రామిరెడ్డి, యం. అయ్యన్న, కె. నారాయణ ఎస్. శేఖర్ రెడ్డి.జి.వెంకట రెడ్డి కె.తులసిరెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పాస్ పుస్తకాలు గడువులోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7,నంది పత్రిక** జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవెన్యూ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆర్డీవోలు, తహసిల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఏప్రిల్ సైకిల్‌లో భాగంగా 13 గ్రామాలకు చెందిన 11,659 ఖాతాలలో ఇప్పటివరకు 7,318 పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన పాస్ పుస్తకాల పంపిణీని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మే సైకిల్ పంపిణీకి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆర్డీవోలు సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. 22ఏ కేసుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో ఉండి 24 గంటలు అప్రమత్తంగా పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను నూరు శాతం సాధించాలని, జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రీ సర్వే ఫేజ్ 1, 2, 3, 4ల పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. ప్రగతిలో వెనుకబడిన మండలాల తాసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ డివిజన్ అధికారులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసి రాజు, జిల్లాలోని తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు..



## జిల్లాలో పాస్ పుస్తకాలు గడువులోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ ఏప్రిల్ 7,నంది పత్రిక** జిల్లాలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు లేకుండా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి రెవెన్యూ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆర్డీవోలు, తహసిల్దార్లు, సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఏప్రిల్ సైకిల్‌లో భాగంగా 13 గ్రామాలకు చెందిన 11,659 ఖాతాలలో ఇప్పటివరకు 7,318 పాస్ పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన పాస్ పుస్తకాల పంపిణీని వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మే సైకిల్ పంపిణీకి ఇప్పటినుంచే ప్రణాళికాబద్ధంగా సిద్ధం కావాలని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఆర్డీవోలు సమర్థవంతంగా పర్యవేక్షించాలని తెలిపారు. 22ఏ కేసుల పరిష్కారంపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో ఉండి 24 గంటలు అప్రమత్తంగా పనిచేసి నిర్దేశిత లక్ష్యాలను నూరు శాతం సాధించాలని, జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రీ సర్వే ఫేజ్ 1, 2, 3, 4ల పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షించారు. ప్రగతిలో వెనుకబడిన మండలాల తాసిల్దార్లు ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ డివిజన్ అధికారులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసి రాజు, జిల్లాలోని తహసిల్దార్లు, మండల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బూతు నేతల రోత గోల!





**'వీకెండ్ కామెంట్'పై పిచ్చి రచ్చ..**
**వైసీపీ నేతల మానసిక స్థితిని చెప్పడమే ఆ వ్యాఖ్యల ఉద్దేశం**
**మహిళలను కించపరచడం కానే కాదు**
**అయినా.. నానా యాగీ చేస్తున్న వైసీపీ నేతలు**
**అధికారంలో ఉండగా బూతులే వారి ప్రపంచం**
**చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై నిత్య దూషణలు**
**నోరు తెరిస్తే లం.. ముం.. కొ.. ముతక పదాలే**
**తమ్మినేని నుంచి పోసాని వరకు అందరిదీ అదే వరస**
**'ఆడంగులు' అంటూ మహిళలను అవమానించిన రోజా**
**మొన్నటికి మొన్న చంద్రబాబును దూషించిన అంబటి**
**నేడు 'మహిళలకు అవమానం' అంటూ దొంగ శోకాలు**

జగన్‌తో రాజకీయంగా విభేదించినందుకు, న్యాయంగా దక్కాల్సిన కుటుంబ ఆస్తుల్లో వాటా అడిగినందుకు సొంత చెల్లి షర్మిలనూ వదల్లేదు. ఆమె పుట్టుకపైనా వ్యాఖ్యలు చేసి.. తల్లి విజయలక్ష్మినీ అవమానించేలా వైసీపీ వాళ్లే పోస్టులు పెట్టారు. అయినా.. జగన్ కిక్కురుమనలేదు. ఇదీ వైసీపీ ఘనత! అలాంటి వైసీపీ నేతలు 'ఏబీఎన్'లో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించారంటూ గగ్గోలు పెడుతున్నారు. 'బూతు'లపై పేటెంట్ తీసుకున్న ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేస్తూ, ధర్నాలకు పిలుపునిస్తున్నారు.వైసీపీ నేతల మానసిక స్థితిని చెప్పడమే ఆ వ్యాఖ్యల ఉద్దేశం

వైసీపీ నేతలు ఇప్పుడు 'ఏబీఎన్–ఆంధ్రజ్యోతి'పై పడీపడీ ఏడుస్తున్నారు. 'ఏబీఎన్'లో ప్రసారమైన 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించారంటూ గగ్గోలు పెడుతున్నారు. 'బూతు'లకు పేటెంట్ తీసుకున్న ఆ పార్టీ నేతలు ఆందోళనలు చేస్తూ, ధర్నాలకు పిలుపునిస్తున్నారు. నిజంగా... 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించే వ్యాఖ్యలున్నాయా? అంటే... లేనే లేదు. 'జగన్ నంది అంటే నంది, పంది అంటే పంది' అని తలలూపుతున్నారని... అమరావతి, మూడు రాజధానులు, మావిగన్ విషయంలోనూ అదే వైఖరి ప్రదర్శిస్తున్నారని సూటిగా, ఘాటుగా చెప్పడమే 'వీకెండ్ కామెంట్'లోని ఆ వ్యాఖ్యల ఉద్దేశం. 'భార్య కాదు చెల్లి అని జగన్ చెప్పినా అలాగే అనుకునే పరిస్థితుల్లో ఉన్నారనే' వ్యాఖ్యలు జగన్‌కు వంతపాడే వైసీపీలోని కొందరు పురుష నేతల మానసిక స్థితిని తెలిపేందుకు వాడినవే! అంతే తప్ప మహిళలను ఉద్దేశించి అన్నవి కావు. మహిళలను కించపరిచే ఉద్దేశమూ అందులో లేదు. ఆ పని చేసిందీ, చేసేదీ వైసీపీ నేతలే! లం... లం కొ, ముం.. ఇవి వారి నోళ్లలో అలవోకగా దొర్లుతాయి.

**పోసాని, అంబటి అయ్యబాబోయ్...** వైసీపీ నేతల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు తీరే వేరు. అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆయనేం చేశారో, ఏం మాట్లాడారో అందరికీ తెలుసు. ఇప్పుడు... విపక్షంలోకి వచ్చాకా ఆయనది అదే తీరు! "...రమ్మను... వాళ్లమ్మా మొగుడిని రమ్మను... లం...కొ" అని మొన్నటికి మొన్న ముఖ్యమంత్రి చంద్రబాబును పేరు పెట్టి తిట్టారు. మరి... ఇది మహిళలను గౌరవించడమా? అరెస్టయ్యాక సైలెంట్ అయ్యారుకానీ... సినీ నటుడు పోసాని కృష్ణ మురళి 'నోటి' మాటేమిటి? చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌లను ఆయన తిట్టిన తిట్లు ఎలాంటివి? అవి... మహిళలను కించపరిచేవి కావా? 'ఆ బిడ్డలు నీకు పుట్టలేదట... ఇంకెవరికో పుట్టారట!! అలాంటి దొం..లం..కొ.. అసలేమసలే!' అని మైకు ముందే పోసాని కృష్ణ మురళి నోరు మురికి చేసుకోలేదా? ఇక... ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి రోడ్‌షోలోనే లం..కొ.. అంటూ కూటమికి చెందిన కీలక నాయకుడిని తిట్టిపోయలేదా?

**'ఆంధ్రజ్యోతి'నీ లక్ష్యంగా చేసుకుని...**

తప్పును తప్పు... అని సూటిగా ఘాటుగా చెప్పడం 'ఆంధ్రజ్యోతి' నైజం. దీనిని వైసీపీ నేతలు జీర్ణించుకోలేరు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడూ, అంతకుముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ, ఇప్పుడూ... వైసీపీది ఒకటే అజెండా! అది 'ఆంధ్రజ్యోతి'పై అక్కసు కక్కడం. ఇందులో భాగంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణనూ లక్ష్యంగా పెట్టుకుని అనేక అసభ్య, అహేతుక పోస్టులు పెట్టారు. ఇప్పుడు వాటిని మళ్లీ తెరపైకి తెచ్చి ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో తిప్పుతున్నారు.

**రోజా.. బూతు!** ఆడవాళ్లు నేడు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న రోజులివి! గాజులు, చీర సంస్కృతిలో భాగమే తప్ప... చేతగానితనానికి ప్రతీకలుగా భావించే కాలం పోయింది. కానీ... వైసీపీ నాయకురాలు రోజాకు మాత్రం ఇవేవీ పట్టవు. 'ఆడంగి వెధవ లు' అని తిట్టడం ఆమెకు చాలా ఇష్టం! 'చీర, చుడీదార్ పంపిస్తా కట్టుకో!'... అంటూ మహిళల వస్త్రధారణను ఎద్దేవా చేశారు. 'పడుకోబెట్టుకోవడం, పడుకోవడం' వంటి పదాలూ వాడారు. ఇక... వైసీపీ హయాంలో... 'రెండు రేప్‌లకే ఇంత రాద్ధాంతమా!?' అంటూ మహిళల మానాలకు విలువే లేనట్లు మాట్లాడారు. మహిళలను అత్యంత దారుణంగా అవమానించేందుకు వాడే పదం 'లం'! అది రోజా నోట ఎన్నోసార్లు అలవోక గా దొర్లిపడింది. అలాంటి రోజా ఇప్పుడు 'వీకెండ్ కామెంట్'లో మహిళలను అవమానించారని... 'ఆంధ్రజ్యోతి' కార్యాలయాలను తగలబెడతామని తెగ ఆవేశ పడుతుండటమే చిత్రం!

**తిట్టడమే కదా మీ పని..** 'గట్టిగా తిట్టే కార్యక్రమం పెట్టుకోండి' అని వైసీపీ అధ్యక్షుడు జగన్ స్వయంగా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సంగతి ఎవ్వరూ మరిచిపోరు. ఇక... వయసులో పెద్దాయన, స్పీకర్ హోదాలో ఉన్న తమ్మినేని సీతారాం లం.. పదంతో సహా పలుమార్లు పచ్చి బూతులు మాట్లాడారు. అవి... మహిళలను కించపరిచేవే. ఇక... టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు చురుకుగా ఉన్న మహిళా నేతను ఉద్దేశించి వైసీపీకి చెందిన మరో మహిళా నాయకురాలు... వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో పచ్చి బూతులు తిట్టారు. అవి రాయాలంటే అక్షరాలే సిగ్గుపడతాయి. ఇక కొడాలి నాని గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది. ఆయనకు జనంపెట్టిన పేరే 'బూతుల మంత్రి'! చంద్రబాబు, లోకేశ్‌ను అడ్డగోలుగా తిట్టిపోశారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ ఆయన నోటికి అడ్డేలేదు. పిచ్చికుక్క, గజ్జికుక్క, సన్నాసి, చవట, గాలినాయుడు, బొచ్చుగాడు, లుచ్చాగాడు, బఫూన్, నిత్య దరిద్రుడు... ఇలా రాస్తూ పోతే ఇంకెన్నో! 'తండ్రి/నాన్న' అనకుండా... 'నీయమ్మా మొగుడు' అని నోరుపారేసుకున్న చరిత్ర కొడాలి నానిది!



# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# సిఎస్‌కెకు ఏమయ్యింది?

ఐపిఎల్ మ్యాచ్‌లో అతి పేలవ ప్రదర్శనలో చెన్నై సూపర్‌కింగ్ సిఎస్‌కే ముందున్నది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ధోనీ అందులో ఉన్నంత సేపు ఊపులో ఉన్న సిఎస్‌కె ఇప్పుడు అత్యంత పేలవ ప్రదర్శన ఇస్తోంది. సొంత మైదానం చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా..తేడాతో విజయం సాధించింది.

# 89 మద్యం బాటిళ్ల పట్టివేత

నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ గోవా, ఢిల్లీ ప్రాంతాల నుంచి వస్తుందనే సమచారం మేరకు ఎస్టీఎఫ్ బీ అండ్ డీ టీమ్ సీఐలు బిక్షారెడ్డి, నాగరాజు సిబ్బంది కలిసి మంగళవారం తెల్లవారు జామున పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 89 ఢిల్లీ, గోవా ప్రాంతాలకు చెందిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిళ్ల విలువ రూ..1.70 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు. పట్టుకున్న మద్యం బాటిళ్లను మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించమని సీఐలు తెలిపారు.

# అంతర్జాతీయంగా అనిశ్చితి ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1
EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com